جناب اکبر الدین اویسی ۔ محمد مصطفیٰ ﷺ کی شان میں گستاخی برداشت نہیں کریں گے ۔

---

MR.SPEAKER: I will call you to my Chamber and sort it out. Now Minister for Higher Education.

DR. Y.S.RAJASEKHARA REDDY: Sir, I just can't understand the way Sri Akbaruddin Owaisi speaks. I just cannot understand what sort of gesticulations he is making and what sort of language he is using. Is it a decent one?

SRI AKBARUDDIN OWAISI: If it is unparliamentary, it can be expunged.

DR. Y.S.RAJASEKHARA REDDY: Are we not citizens who know some civilization and culture? Are we supposed to talk like this in the House?

SRI AKBARUDDIN OWAISI: What sort of language I used? Did I use any unparliamentary words? I did not use them. If used, that should be expunged. I was very well within the parliamentary limits.

MR. SPEAKER: I will set the record straight. Please take your seat.

DR. Y.S.RAJASEKHARA REDDY: I just don't know. This House cannot just be run like this at all. If one gets agitated, there are some ways and means to redress it. He is not a member elected for the first time. He is an experienced member. Without any restraint, the way he is looking, the way he is gesticulating and the way he is talking, this is not the behaviour expected of an educated young man. I am so sorry. The House cannot be run like this.

MR.SPEAKER: We will leave it here.

SRI AKBARUDDIN OWAISI: I never wanted to hurt.

MR.SPEAKER: You are little emotional. I will call you to my Chamber.

SRI AKBARUDDIN OWAISI: I am a learner. I have learnt from the Hon'ble Chief Minister when he was the Leader of the Opposition. I have learnt from him. I am still doing it. I am a learner. I am learning.

MR.SPEAKER: Please take your seat.

جناب اکبر الدین اویسی ۔ اسپیکر صاحب کیا یہ بات غلط ہے کہ قرارداد پیش کرنے کیلئے ہماری پارٹی پہل نہیں کی تھی۔ کیا میں غلط بول رہا ہوں۔ آپ اس بات سے اچھی طرح واقف ہیں ۔

---

MR.SPEAKER: Yes, you came to me. I will call you and sort it out in my Chamber please.

SRI AKBARUDDIN OWAISI: The cases should be withdrawn. It should be looked into. Who is responsible, should be booked.

MR.SPEAKER: I will sort it out. You made your point.

جناب اکبر الدین اویسی ۔ اسپیکر صاحب کیا یہ بات غلط ہے کہ قرارداد پیش کرنے کیلئے ہماری پارٹی پہل نہیں کی تھی۔ کیا میں غلط بول رہا ہوں۔ آپ اس بات سے اچھی طرح واقف ہیں ۔

MR.SPEAKER: It has been a unanimous resolution. There is no problem on that. Please take your seat.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, అక్బరుద్దీన్ ఒవైసి గారిని ఇక్కడ అసెంబ్లీలో వున్నప్పుడు అరెస్ట్ చేస్తే అది సరియైన పద్ధతి కాదు. కాని నేను మనవి చేసేదేమంటే ఎక్కడో డెన్మార్క్‌లో మహ్మద్ ప్రవక్త పైన కార్టూన్లు వేస్తే ఇక్కడ దానిపై చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోమని చెప్పడం జరిగింది. వారు ఫ్లోర్ లీడర్‌గా వున్నప్పుడు ఆ విధమైన శ్రద్ధ తీసుకున్నారా? దానిని వారు ఆలోచించాలి. డెన్మార్క్‌లో కార్టూన్లు వేస్తే పాత బస్తీలోని ప్రజలు ఏమి అన్యాయం చేశారు సర్? వారు డెన్మార్క్‌లో వున్నారా? ఒకసారి ఆలోచించండి. బస్సుల్లో పోయే వారిని, మహిళలని కూడా చూడకుండా......(మైకు కట్ అయింది)

MR.SPEAKER: Don't get into the subject. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్ అలౌ చేశాను. మీరు సబ్జెక్ట్‌లోకి పోకుండా హౌస్ గురించి మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: సార్, ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ప్రొటెస్ట్ చేయడానికి రైట్ వుంటుంది. నా నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు ఈ విషయంలో ప్రొసెషన్ చేసి ప్రొటెస్ట్ తెలుపుతామన్నప్పుడు నేను పోలీసులతో మాట్లాడితే అలౌ చేయడం జరిగింది.

MR.SPEAKER: Please resume your seat. Now are you getting into the subject. I am sorry. మీరు సబ్జెక్ట్ గురించి మాట్లాడకండి. మీరు మాట్లాడడానికి అవకాశమిచ్చింది not on the subject. You can speak, but again don't get back to the subject. దయచేసి మీరు సబ్జెక్ట్ గురించి కాకుండా హౌస్ గురించి మాట్లాడండి. but not again on the subject. Only on the adjournment motion. No discussion on the subject.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: సార్, నేను చంద్రబాబు నాయుడు గారిని ఒకటే అడుగుతున్నాను. వారు ఒకే సైడ్ పోతున్నారు. ఇంకోసైడ్ కూడా ఆలోచించమని చెబుతున్నాను. ఆయన ఫ్లోర్‌లీడర్‌గా వున్నప్పుడు ఈ అసెంబ్లీలో ఆ విధంగా ఆలోచించారా? మీరు కూడా ఉన్నారు కద సార్?( మళ్లీ మైకు కట్ అయింది.)

MR.SPEAKER: O.K., We will leave it here. Now we will go on to the Question Hour. No more on this.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: సార్........ ఒకసారి మైకు ఇవ్వండి........

MR.SPEAKER: No I am sorry, Janardhan Reddy Garu. No more on this. That is enough please. I am not converting it into the debate. Kishan Reddy Garu, on the adjournment motion.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: ఒక రెండు నిమిషాలు అవకాశమివ్వండి సార్......

MR.SPEAKER: On the adjournment motion only.

ఉ.9.40

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : సార్, ఏదైతే కార్టూన్ వివాదం ఉందో దానికి సంబంధించి ఇక్కడ జండాలు తగలబెడుతున్నారు. హైదరాబాదులో మొన్న జరిగిన సంఘటనపై, వారిని అరెస్ట్ చేసిన సంఘటనపై ఇక్కడ చర్చ పెట్టండి, అసలు దాని మీద ఇక్కడ చర్చ జరగాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్) : సార్, ఈ వాయిదా తీర్మానాలకు సంబంధించి ప్రధాన ప్రతిపక్షం ఇస్తేనే ప్రభుత్వం స్పందిస్తోంది. కాని మేము ఇచ్చిన అంశాలకు సంబంధించి అసలు ప్రాధాన్యతా ఉందా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించడం లేదు. ప్రధానమైన విషయాల మీద వాయిదా తీర్మానాలు ఇస్తున్నపుడు ప్రభుత్వం సానుకూలంగా స్పందించవలసిన అవసరం వుంది. అందులో మన రాష్ట్రానికి సంబంధించి, మన రాష్ట్ర ప్రజలకు ప్రయోజనకరమైన అంశాలున్నాయా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం ఎప్పుడైనా ఆలోచించిందా? రూలింగ్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షాలు ఇచ్చిన వాటి మీద తప్ప చిన్న పార్టీలు ఇచ్చిన వాయిదా తీర్మానాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలుగును ప్రాచీన భాషగా గుర్తించవలసిన అవసరం ఉందని ఈరోజు రాష్ట్రమంతా చర్చ జరుగుతున్న విషయం మీకు తెలుసు. తమిళనాడుకు చెందిన తమిళ భాషను ప్రాచీన భాషగా గుర్తించి, మన భాషను గుర్తించనందుకు ఏ రకమైన ఆందోళన రాష్ట్ర ప్రజల్లో వుందో ప్రతిరోజూ పత్రికలలో చూస్తున్నాం . ఈ సందర్భంగా ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను, తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించ వలసిన అవసరం వుందని కోరుతూ ఈ అసెంబ్లీ నుంచి మనం ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపుదాం . అదే విధంగా జనార్ధన్ రెడ్డిగారు చెప్పినట్లు, నేను మొన్న చెప్పినట్లుగా పాత నగరంలో జరిగిన ఘర్షణలపై ఈ సభలో చర్చ జరగవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రాష్ట్రంలో కొత్త విశ్వవిద్యాలయాల స్థాపన

**ప్రశ్న నెం.31(5021)**

సర్వశ్రీ టి. హరీష్‌రావు (సిద్దిపేట), నాయిని నర్సింహారెడ్డి(ముషీరాబాద్), ఇ. రవీందర్‌రెడ్డి (ఎల్లారెడ్డి ), ఇ. రాజేందర్ (కమలాపూర్), కె. లింగయ్య (నేరేళ్ల), శ్రీమతి ఎం . పద్మాదేవేందర్ రెడ్డి (రామాయంపేట) – గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో క్రొత్తగా విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

ఆ) అయితే, ఏ ప్రాతిపదికపై వాటిని ఏర్పాటు చేస్తారు?

ఇ) క్రొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడంలో వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి ప్రభుత్వం ఏదైనా ప్రాధాన్యత ఇస్తుందా?

**ఉన్నత విద్యాశాఖా మంత్రి( శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు ):**

అ) అవునండీ

ఆ) రాష్ట్రంలోని మూడు ప్రాంతాలు అనగా, తెలంగాణా, కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతంలో ఒక్కొక్క క్రొత్త విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది .

ఇ) అవునండీ. నిజామాబాదు వద్ద ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడమవుతుంది.

MR. SPEAKER : Now, it is 9.40. Hereafter single supplementary only. Otherwise, I will postpone this Question and bring it up at a later date. Only one Member should speak on this.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, ఈరోజు మంత్రిగారు ఇచ్చినటువంటి సమాధానం – తెలంగాణా ప్రాంతం వెనుబడింది, వెనకబడడమే కాదు ఇంకా వెనక్కి నెట్టేస్తున్నాం, వెనకబడేస్తున్నామనే విధంగా వుంది. ఈరోజు నాలుగు జిల్లాలున్న రాయలసీమలో మూడవ యూనివర్శిటీ పెడుతామని చెబుతున్నారు, ఇప్పటికే అక్కడ రెండు యూనివర్శిటీలున్నాయి. నాలుగు జిల్లాలున్న రాయలసీమకు మూడు యూనివర్శిటీలిస్తున్నారు . తెలంగాణాలో మొత్తం పది జిల్లాలున్నాయి. తెలంగాణాకు సంబంధించి ఉస్మానియా యూనివర్శిటీ మరియు కాకతీయ యూనివర్శిటీ అనే రెండు యూనివర్శిటీలు మాత్రమే వున్నాయి. ఉస్మానియా యూనివర్శిటీ అన్నది వెనుకటికి ఎప్పుడో నిజాం కాలంలో ఏర్పాటు చేయబడిన యూనివర్శిటీ . ఈరోజు స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నామని అంటున్నారు, తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రలో కలిపి ఈనాటికి యాభై ఏళ్లు అయింది. ఈ యాభై ఏళ్లలో తెలంగాణాలో పెట్టిన ఒకే ఒక యూనివర్శిటీ కాకతీయ యూనివర్శిటీ . నాలుగు జిల్లాలున్న రాయలసీమలో మూడు యూనివర్శిటీలుంటే, పది జిల్లాలున్న తెలంగాణాలో ఎనిమిది యూనివర్శిటీలుండడం న్యాయం అవుతుంది. పదిహేడు శాతం జనాభా వున్న రాయలసీమలో మూడు యూనివర్శిటీలు పెడతారు, 42శాతం జనాభా ఉన్న తెలంగాణాలో కూడా మూడు యూనివర్శిటీలు పెడతామంటే ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? అంటే తెలంగాణాను ఇంకా వెనక్కి నెడతామనుకుంటున్నారా? తెలంగాణా వెనుకబడి వుంది, అభివృద్ధి చేస్తామని చెప్పిన మీరు పదిహేడు శాతం జనాభా వున్న రాయలసీమలో మూడు యూనివర్శిటీలు ఉంటే , 42శాతం జనాభా ఉన్న తెలంగాణాలో కూడా మూడు యూనివర్శిటీలు వుండాలనడం న్యాయమా? ఏ ప్రకారంగా చూసినా కూడా తెలంగాణాకు ఎనిమిది యూనివర్శిటీలు రావాలి.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కడపలో యూనివర్శిటీకి ఫౌండేషన్ వేశారు, ఆ సందర్భంలో వారు మాట్లాడుతూ వంద కాలేజీలకు కలిపి ఒక యూనివర్శిటీని పెట్టవచ్చన్నారు. శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీలో 190 కాలేజీలున్నాయి, దాన్ని డివైడ్ చేసి వంద కాలేజీలకు ఒక యూనివర్శిటీ పెడదామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనన్ని కాలేజీలు ఉస్మానియా యూనివర్శిటీ క్రింద వున్నాయి. ఉస్మానియా యూనివర్శిటీ క్రింద 800 కాలేజీలున్నాయి, వంద కాలేజీలకు ఒక యూనివర్శిటీ ప్రకారం ఎనిమిది యూనివర్శిటీలు రావాలి. కాకతీయ యూనివర్శిటీ క్రింద 495 కాలేజీలున్నాయి, ఆ ప్రకారం ఐదు యూనివర్శిటీలు రావాలి. మీరు ఏ ప్రాతిపదికన చూసినా గాని తెలంగాణా ప్రాంతంలో ఎనిమిది యూనివర్శిటీలు రావాలి. జాతీయ, అంతర్జాతీయ విద్యా ప్రమాణాలను చూస్తే ప్రతి రెండు వందల కాలేజీలకు ఒక యూనివర్శిటీ ఉంటుంది. ఈరోజు రాయలసీమలో వంద కాలేజీలకు ఒక యూనివర్శిటీ పెడుతున్నారు. తెలంగాణాలో 800 వందల కాలేజీలకు ఒకే యూనివర్శిటీ వుంది.

అధ్యక్షా, పర్ కేపిటా ఎక్స్‌పెండిచర్, పర్ స్టూడెంట్ – 18 సంవత్సరాల వయసు నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సున్న విద్యార్థులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతున్న డబ్బులు చూస్తే, తెలంగాణాలో ఒక విద్యార్థి మీద ఈ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతున్న డబ్బు చాలా తక్కువగా వుంది. అందులో కాకతీయ యూనివర్శిటీ విద్యార్థులకు పెట్టే ఖర్చు ఈరోజు ఆంధ్ర ప్రాంతంలో ఖర్చు పెడుతున్న డబ్బులో సగానికి సగం మాత్రమే వుంది. రాయలసీమలో హైయస్ట్ ఖర్చు పెడుతున్నారు. అంత ఎక్కువ ఖర్చు పెట్టిన ప్రాంతంలో మళ్లీ ఇంకొక యూనివర్శిటీ ఇస్తారు, తక్కువ ఖర్చు పెడుతున్న తెలంగాణా ప్రాంతంలో యూనివర్శిటీలు పెట్టడానికి వెనక్కిబోతున్నారు. ఈరోజు రాజశేఖర్ రెడ్డిగారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి, ఆయన కడపకు పోతారు యూనివర్శిటీకి ఫౌండేషన్ స్టోన్ వేస్తారు. టెండర్లు కూడా పిలిచారు, నేచురల్ సైన్సెస్ బిల్డింగు కడుతున్నారు, ఫిజికల్ సైన్సెస్ బిల్డింగ్ కడుతున్నారు, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగు కూడా కడుతున్నారు. స్టూడెంట్స్ హాస్టల్ బిల్డింగ్ కడుతున్నారు. కడపలో యూనివర్శిటీ పనులు ప్రారంభమవుతాయి, తెలంగాణాలో ఇస్తామన్న ఒక్క యూనివర్శిటీకి సంబంధించి మాత్రం కమిటీలు, స్థలాన్వేషణలంటూ కాలయాపన చేస్తున్నారు. కడపకు మాత్రం అర్జంటుగా నిధులు కేటాయించి బిల్డింగులు కట్టడం జరుగు

తోంది. ఇదెక్కడి న్యాయమండీ? ఈ రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతానికి న్యాయం జరగాలంటే, జనాభా ప్రాతిపదికన, జిల్లాల ప్రాతిపదికన, కాలేజీల ప్రాతిపదికన, విద్యార్థుల సంఖ్యా ప్రాతిపదికన , పర్ కేపిటా ఇన్‌కమ్ ప్రాతిపదికన, వెనుకబాటుతనం ప్రాతిప దికన ఏ ప్రకారం చూసినా కూడా తెలంగాణాకు ఎనిమిది యూనివర్శిటీలు తప్పకుండా రావాలి. కావున తెలంగాణాలో ఎనిమిది యూనివర్శిటీలను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదా లేదా? తెలంగాణాను వెనక్కి నెట్టడమే వారి లక్ష్యమా? దయచేసి తెలియజే యాలని మా టిఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాం .

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు తెలంగాణాలో ఉన్నవి రెండు యూనివర్శిటీలు కాదు . తెలంగాణా ప్రాంతంలో ఉస్మానియా యూనివర్శిటీ, కాకతీయ యూనివర్శిటీ, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివ ర్శిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యా లయం వంటివి ఆరు కన్వెన్షనల్ యూనివర్శిటీగా వున్నాయి. ఇవి గాకుండా డీమ్డ్ యూనివర్శిటీస్‌గా ఇంకా ఆరు యూనివర్శి టీలున్నాయి. అదే ఆంధ్ర ప్రాంతంలో చూస్తే అక్కడ మూడు యూనివర్శిటీలు – ఆంధ్ర యూనివర్శిటీ, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ, ఎన్.టి.ఆర్. హెల్త్ యూనివర్శిటీలున్నాయి. రాయలసీమ ఏరియాలో కన్వెన్షనల్ యూనివర్శిటీలుగా శ్రీవేంకటే శ్వర యూనివర్శిటీ, శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ, ద్రావిడన్ యూనివర్శిటీ, శ్రీ పద్మావతీ మహిళా యూనివర్శిటి, వెటర్నరీ యూనివర్శిటీ అని ఐదు యూనివర్శిటీలున్నాయి. తెలంగాణాలో వున్న ఆరు కన్వెన్షనల్ యూనివర్శిటీలే గాకుండా నిజామాబా దు ప్రాంతంలో మరొక యూనివర్శిటీని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీని మీద ఒక కమిటీ కూడా వేశాం, కమిటీ ఇచ్చే ఫీజిబిలిటీ రిపోర్టు ప్రకారం ఎక్కడైతే వంద కాలేజీలున్నాయో అక్కడ యూనివర్శిటీని పెట్టమని చెప్పడం, యుజిసి నార్మ్స్ ప్రకారం, ఆల్ ఇండియా యూనివర్శిటీ అసోసియేషన్ రూల్స్ ప్రకారం కూడా వంద కాలేజీలకు ఒక యూనివ ర్శిటీ ఏర్పాటు చేయడం సముచితమని చెప్పడం జరిగింది. దాని మీద కూడా స్టేట్ గవర్నమెంటు ఒక కమిటీ వేసి ఎక్కడెక్కడ యూనివర్శిటీలు ఏర్పాటు చేయాలన్నపుడు, ప్రాంతీయ విభేదాలు లేకుండా మూడు చోట్ల ఒక్కొక్క యూనివర్శిటీని స్థాపించి , రానున్న కాలంలో సెకండ్ ఫేజులో నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు కలిపి మరొక యూనివర్శిటీని పెట్టవచ్చని, అలాగే కోస్టల్ ఏరియాలో నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు కలిపి ఒక యూనివర్శిటీని పెట్టాలని రికమెండ్ చేయడం జరిగింది. అంతేగాకుండా ఎక్క డైతే కాలేజీలు పెద్ద సంఖ్యలో వున్నాయో, ఎక్కడైతే స్టూడెంట్స్ స్ట్రెంగ్త్ అధికంగా వుందో వాటిని కూడా డీమ్డ్ యూనివర్శిటీలుగా చేయాలని ఎ.పి స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ చేసిన ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ రకంగా చూస్తే రానున్న కాలంలో తెలంగాణా ప్రాంతాంలో ఎక్కువ యూనివర్శిటీలు రావడానికి అవకాశం ఉంది. ఇంతకు ముందు ప్రభుత్వం చేసినట్లుగా ప్రాంతీయ అసమానతలు రెచ్చగొట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడం లేదు. తప్పకుండా అన్ని ప్రాంతాలను సమా నంగా అభివృద్ధి చేయడానికి ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : Harishrao garu, this is Question Hour. Kindly ask the questions specifically. If you want to get into details, you can take it up later. Again I will not be able to give you sufficient time, that is why I am telling you.

ఉ.9.50

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం పూర్తిగా మిస్‌గైడ్ చేసే విధంగా ఉంది. సభలో ఉన్న వారి హక్కులు కాపాడే బాధ్యత మీ మీద ఉంది. మంత్రిగారు స్టేట్ యూనివర్సిటీల గురించి చెబుతున్నారు. మేము అడిగేది రీజినల్ యూనివర్సిటీల గురించి. దాని గురించి సమాధానం లేదు. మీ ప్రాతిపదిక ఏమిటి? వెనుకబడ్డ ప్రాంతాలలో తక్కువ యూనివర్సిటీలు ఉన్న దగ్గర ముందు పెడతారా? లేక నాలుగు జిల్లాలలో రెండు యూనివర్సిటీలుంటే మూడవది పెట్టాలంటే డబ్బులు అలకేట్ చేసి పనులు స్టార్ట్ చేస్తారా? తెలంగాణాకు వచ్చేసరికి స్థలం వెతుకుతూనే ఉంటారా? జాగా ఫైనలైజ్ కాదు. కమిటీ కావాలి. రాయలసీమలో అయితే కమిటీ అక్కరలేదు. డబ్బులు త్వరగా ఇస్తారా? స్టేట్ యూనివర్సిటీలకు, రీజనల్

యూనివర్సిటీలకు సంబంధం లేదు. ఉస్మానియా క్రింద 600 , కాకతీయ క్రింద 600 డిగ్రీ కాలేజీలలో చదువుకునే పిల్లలకు పి.జి. సీట్లు దొరకడం కష్టమా? లేక ఈ రోజు కడప, కృష్ణదేవరాయ యూనివర్సిటీల పరిధిలో ఉన్న వంద కాలేజీలలో పిల్లలకు సీట్లు దొరకటం కష్టమా? తెలంగాణాలో 1200 కాలేజీలున్నాయి. కాబట్టి 12 యూనివర్సిటీలు ఇస్తారా మంత్రిగారిని చెప్పమనండి. మంత్రిగారు మాట్లాడుతూ స్టేట్ యూనివర్సిటీలు హైదరాబాదులో ఉన్నాయని అన్నారు. తిరుపతిలో ఆరు స్టేట్ యూనివర్సిటీలున్నాయి. మహిళా యూనివర్సిటీ, ద్రవిడ యూనివర్సిటీ, సంస్కృత యూనివర్సిటీ, స్విమ్స్, వెంకటేశ్వర యూనివర్సిటీలున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వెటర్నరీ యూనివర్సిటీ వచ్చింది. హైదరాబాదులో అక్కరలేదా? ఈ ప్రాంతంలో మహిళలు తిరుపతి వెళ్లి చదువుకోవాలా? స్టేట్ యూనివర్సిటీలలో వాస్తవానికి అన్యాయం జరుగుతుంది. మెడికల్, ఇంజనీరింగ్ సీట్లలో , స్టేట్ యూనివర్సిటీలలో తెలంగాణా వారికి 33 శాతం సీట్లు మాత్రమే ఇస్తున్నారు. కాని జనాభా ప్రాతిపదికన 42 శాతం సీట్లు రావాలి. కాబట్టి దానికనుగుణంగా తొమ్మిది శాతం సీట్లు పెంచాలని కోరుతున్నారు. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఉంది. వారు పరిశీలిస్తున్నారని మంత్రిగారు చెప్పారు. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు తెలంగాణాకు చెందిన వారు ఒక్కరు కూడా ఛైర్మన్ కాలేదు. వైస్ ఛైర్మన్ పోస్టు తెలంగాణా వారికి ఇచ్చేవారు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వైస్ ఛైర్మన్ పోస్టు కూడా ఇవ్వలేదు. తెలంగాణా విద్యార్థి సంఘాలు రెక్వెస్ట్ చేస్తే అడిషనల్ వైస్ ఛైర్మన్ లాంటి సిక్స్త్ ఫింగర్ పోస్టు క్రియేట్ చేసి ఇచ్చారు. అలా అయితే స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారు మాకెలా న్యాయం చేస్తారు? మీరు ఏ విధంగా న్యాయం చేస్తారు? రాష్ట్రం అడిగితే ముఖ్యమంత్రిగారు మేము సమగ్రాభివృద్ధి చేస్తామన్నారు, మా శరీరంలోని అన్ని భాగాలు సమానమే అని చెబుతారు. తెలంగాణా అభివృద్ధి ఎక్కడకు పోయింది?

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, రాయలసీమలో స్థలం చూశారు, బిల్డింగు కడుతున్నారని సభ్యులు అంటున్నారు. కడపలో పిజి సెంటర్‌కు అమౌంట్ రిలీజ్ చేశారు అంటే దానికి సఫిషియంట్ ల్యాండ్ ఉంది. ఆ ల్యాండ్‌ను యూనివర్సిటీకి ఎప్పుడైతే ఇస్తామని డిక్లేర్ చేసిన తరువాత ఆ ల్యాండ్ సరిపోతుందని యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నారు. నిజామాబాదులో గౌరవ మంత్రిగారు డి.శ్రీనివాస్‌గారి సమక్షంలో స్టేట్ కౌన్సిల్ కమిటీ వారు స్థలం సర్వే చేశారు. ఫైనలైజ్ అయిపోవచ్చింది. రిపోర్టు గవర్నమెంట్‌కు సబ్‌మిట్ చేస్తామని కమిటీ వారు చెప్పారు. కోస్టల్ ఏరియాలో రాజమండ్రిలో స్థల సేకరణ ఫైనల్ చేయడం జరుగుతుంది. కమిటీ వారు త్వరలో నిర్ణయం తీసుకుంటారు. ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టే పద్ధతిలో మాట్లాడడం పద్ధతి కాదు. ఇంతకుముందు కూడా చెప్పాను. సెకండ్ ఫేజ్‌లో నల్గొండ, ఖమ్మం జిల్లాలలో మరొక యూనివర్సిటీ స్టార్ట్ చేసే అవకాశం ఉంది. ఆ విధంగా కమిటీ రికమండ్ చేసింది. సెల్ఫ్ సఫిషియంట్ కాలేజీలు తెలంగాణాలో ఏమున్నాయో గుర్తిస్తూ వాటిని కూడా డీమ్డ్ యూనివర్సిటీలుగా చేయించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ రకంగా తెలంగాణాకు న్యాయం జరుగుతుంది. తెలంగాణాకు అన్యాయం చేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదని మరల మరల చెబుతున్నాను. అటువంటి పరిస్థితులలో వివక్ష చూపించే పరిస్థితి లేదు. యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ఇస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి రు.71 కోట్లు, కాకతీయ యూనివర్సిటీకి రు.18 కోట్లు, అంబేద్కర్ యూనివర్సిటీకి రు.7 కోట్లు, పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి రు.5 కోట్లు ఇస్తున్నాము. స్టేట్‌లో ఆరు డీమ్డ్ యూనివర్సిటీలు తెలంగాణా ఏరియాలో ఉన్నాయి. తెలంగాణాలో యూనివర్సిటీల సంఖ్య చాలా ఎక్కువగానే ఉంది. రానున్న కాలేజీల పరిస్థితిని బట్టి రానున్న కాలంలో చర్యలు తీసుకుంటాము. దానికనుగుణంగా త్వరలో యూనివర్సిటీలను పెంచే సంఖ్యను పరిగణనలోనికి తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

(టిఆర్ఎస్ సభ్యుల వారి సీట్లలో నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, మంత్రిగారిని స్ట్రెయిట్‌గా చెప్పమనండి. లేదంటే సభ నుండి వాకౌట్ చేస్తాము. వంద కాలేజీలకు ఒక యూనివర్సిటీ చొప్పున 1200 కాలేజీలకు 12 యూనివర్సిటీలు ఇస్తామని చెప్పండి. మీ ప్రియారిటీ ఏమిటి?

వెనుకబడిన ప్రాంతాలలో ప్రియారిటీ ఇస్తారా? లేక ఆల్‌రెడీ ఉన్న ప్రాంతాలలో ప్రియారిటీ ఇస్తారా? హైదరాబాదులో ఇప్పటికే చాలా యూనివర్సిటీలున్నాయని అన్నారు. అవి స్టేట్ యూనివర్సిటీలు . వాటిలో తెలంగాణా వారికి 33 శాతం సీట్లు మాత్రమే ఇస్తున్నారు. కాని జనాభా ప్రాతిపదికన 42 శాతం సీట్లు రావాలి. కాబట్టి దానికనుగుణంగా తొమ్మిది శాతం సీట్లు పెంచాలని కోరుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మెడికల్ కాలేజీలు రాయలసీమలోని మూడు జిల్లాల్లో మూడు మెడికల్ కాలేజీలుంటే మరల నాలుగవ జిల్లాలో నాలుగవ మెడికల్ కాలేజి పెట్టారు. రాయలసీమలో నాలుగు జిల్లాలకు నాలుగు మెడికల్ కాలేజీలు పెట్టారు. తెలంగాణాలో పది జిల్లాలలో వరంగల్, హైదరాబాద్ తప్ప మిగిలిన ఎనిమిది జిల్లాల్లో గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు ఎక్కడా లేవు. దే ఆర్ బుల్డోజింగ్ ది హౌస్. తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్తగా గవర్నమెంట్ మెడికల్ కాలేజి ఏర్పాటు చేస్తే రాయలసీమ, కడప కనపడింది తప్ప తెలంగాణాలోని ఎనిమిది జిల్లాలు కనపడలేదా? ఎందుకు ఏర్పాటు చేయలేదు. ప్రతి వంద కాలేజీలకు ఒక యూనివర్సిటీ పెడతారా, లేదా? చెప్పమనండి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: గౌరవసభ్యులు చెప్పినట్లుగా పది యూనివర్సిటీలు అంటే సబబు కాదు. ప్రాంతాలలో ఎక్కడ అవసరం అయితే అక్కడ కాలేజీ ప్రభుత్వం యొక్క బాధ్యత. తెలంగాణాలో ఎన్ని యూనివర్సిటీలున్నాయో గౌరవ సభ్యులు పూర్తిగా అర్థం చేసుకోలేకపోతున్నారు.
ఉ. 10.00

మొత్తం 14 యూనివర్సిటీలు తెలంగాణా ఏరియాలో ఉన్నాయి. ఆంధ్రా ఏరియాలో స్టేట్ యూనివర్సిటీలు నాలుగున్నాయి. రాయలసీమ ఏరియాకి సంబంధించి మొత్తం తొమ్మిది యూనివిర్సిటీలు ఉన్నాయి. తెలంగాణాలో చాలా యూనివర్సిటీలు ఉన్నాయి. ఎక్కడా అన్యాయం జరిగే పరిస్థితి లేదు. రానున్న కాలంలో ఇంకా ఎక్కువ యూనివర్సిటీలు తెలంగాణా ప్రాంతంలో పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇది స్టేట్ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ పరిశీలనలో ఉంది.

(టి.ఆర్.ఎస్ సభ్యులచే అంతరాయం)

కాలే జెస్‌కి ప్రపోర్షనేట్‌గా యూనివర్సిటీస్ ఇచ్చే విషయమై స్టేట్ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వాళ్లు ఒక కమిటీని వేయడం జరిగింది. తప్పకుండా మేము పరిశీలన చేస్తామని, ఏదేమైనప్పటికీ తెలంగాణా ఏరియాలో ఎక్కువ యూనివర్సిటీలున్నాయి. ఇది యదార్థం సార్.

(టి.ఆర్.ఎస్ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీరు అడిగిన ప్రశ్నలకు మినిస్టర్ గారు రిప్లై ఇచ్చారు. I am sorry. No more on this. Please resume your seats.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, మంత్రి గారు తెలంగాణా ఏరియాలో 14 యూనివర్సిటీలున్నాయని సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. అవి స్టేట్ యూనివర్సిటీలు. స్టేట్ యూనివర్సిటీలకు, రీజనల్ యూనివర్సిటీలకు ఏ మాత్రం సంబంధం లేదు. ఇది మంత్రి గారు తెలిసి చెబుతున్నారో, తెలియక చెబుతున్నారో అర్థం కావడం లేదు. స్టేట్ యూనివర్సిటీలలో మాకు ఇచ్చే వాటా ముప్పై అయిదు శాతం. రీజినల్ యూనివర్సిటీలలో పి.జి కోర్సులలో ఆయా డిగ్రి కాలేజీలలో చదువుకునేటువంటి పిల్లలకు ఆ యూనివర్సిటీలలో ఎంట్రీ ఉంటుంది. పద్నాలుగు యూనివర్సిటీలు తెలంగాణాలో ఉన్నాయని చెబుతున్నారు. అది పూర్తిగా అబద్ధం. అవి స్టేట్ యూనివర్సిటీలు. తెలంగాణాలో రెండు యూనివర్సిటీలు మాత్రమే ఉన్నాయి. ప్రతి వంద కాలేజీలకు రాయలసీమలో ఒక యూనివర్సిటీ పెట్టగలిగినప్పుడు, తెలంగాణా ప్రాంతంలో ప్రతి వంద కాలేజీలకు యూనివర్సిటీ పెట్టాలని ప్రభుత్వాన్ని పదే పదే అడిగినప్పటికీ కూడా ఈ ప్రభుత్వం నుండి సరైన సమాధానం రానందుకు నిరసనగా మేము వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు  సభ నుండి వాకవుట్ చేసారు)

## ఎస్.ఎం.ఎస్.ల ద్వారా భూముల రికార్డుల సమాచారం

ప్రశ్న నెం.32( 4886 )

Sri D. Sridhar Babu(Manthani), Sri J. Rathnakar Rao (Buggaram), Sri T. Venkata Rao(Guntur-2) - Will the Minister for Revenue, Relief and Rehabilitation be pleased to state:

(a) Whether it is a fact that a system has been introduced in Hyderabad to get information regarding land record through SMS,
(b) If so, the details therefore and
(c) Whether there is any proposal to extend the similar facility to other cities/towns in the State?

**Minister for Revenue, Relief and Rehabilitation (Sri D. Prasada Rao):**

(a) Yes sir.
(b) This facility has been provided from 31st December, 2005 for data pertaining to Town Survey Land Register date of Hyderabad District.

1. This application has been developed in association with the National Informatics Centre, Hyderabad.
2. This application is only restricted to the town survey data of the Hyderabad District only.
3. This application has been developed with a cost of Rs.12,000 for purchase of GSM (Global System for Mobile Communication) Modem
4. Facilitates to know the land details by sending the Block Number, Ward Number and Town Survey number to a designated number i.e., 94408 15861
5. The data which is obtained:
   Enjoyers of the property, Area in Sq.mts. Locality where the property exists.
6. The size of the message is limited to 160 characters only
7. In case the size of the date is more than 160 characters, then two SMS's will be received.
8. The number of SMS's received on this service are about 1900.

(c)
1. The town survey date of Hyderabad District is in English language where as the date of land records (Pahani/Adanagal)of the entire State is in Telugu language.

2. The technology for development of SMS application in English language is easily available.

3. However National Informatics Centre, Hyderabad is attempting to develop the SMS application for Telugu Data also.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, ఈరోజు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్‌లో సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండే విధంగా అనేక చర్యలు చేపట్టిన దిశలో హైదరాబాద్ కలెక్టరేట్‌లో కూడా , ల్యాండ్ రికార్డ్స్ పరంగా పూర్తి స్థాయిలో విషయ సేకరణ గురించి సామాన్య ప్రజానీకానికి ఒక మంచి ఫెసిలిటీని కల్పించే ప్రతిపాదన ఈ ఎస్.ఎం.ఎస్ ద్వారా కల్పించడం చాలా సంతోషం. కేవలం వన్ రుపీ ఎస్.ఎం.ఎస్ ద్వారా విషయ సేకరణ లభ్యమయ్యేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గౌరవ మంత్రి గారి సమాధానం పూర్తిగా ఇచ్చారు. నేను రెండు మూడు వివరణలు అడుగుతున్నాను. హైదరాబాద్ జిల్లాలో ఎస్.ఎం.ఎస్ సమాచార వ్యవస్థకి ప్రత్యేక వ్యవస్థను ఏదైనా ఏర్పాటు చేయడం జరిగిందా, లేనిపక్షంలో ఏర్పాటు చేస్తున్న దిశలో ఏవైనా కార్యక్రమాలు చేస్తున్నారా? ఈనాడు ఇంటర్నెట్‌లో పూర్తి స్థాయిలో వివరాలను సేకరించి పెట్టడం జరిగితోంది. రంగారెడ్డి జిల్లాలో ఈ సేవ కేంద్రాల ద్వారా రెవెన్యూ శాఖకు సంబంధించి, ప్రత్యేకంగా భూ సేకరణకు సంబంధించిన కార్యక్రమాలన్నింటినీ చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఈ మధ్య కలెక్టర్స్ కాన్ఫరెన్సులలో ఈ కార్యక్రమాన్ని తీసుకోవాలని చెప్పారు. ఈ

సేవ కేంద్రాల ద్వారా తక్కువ రుసుముకు అన్ని జిల్లాలకు అందజేసే కార్యక్రమాన్ని చేస్తున్నారా? దీనికి సంబంధించి ఇంకొక సమాచారం ఏమిటంటే, నిజామాబాద్ జిల్లాలో సమగ్ర భూ సమాచార విధానం, రీసర్వే చేయించి అగస్టు 2000 లోపల చేయాలని ప్రభుత్వ సంకల్పం ఏదైతే ఉందో, మిగతా ఇతర జిల్లాలకు కూడా ఇదే విధంగా భూ సమాచార విధానాన్ని ఇంప్లిమెంట్ చేసే దిశలో వెళ్తున్నారా? ప్రత్యేకంగా ఇంటర్నెట్ సర్వీసులు, ఈ సేవ సెంటర్స్ పరంగా సామాన్య ప్రజానీకానికి చేరువలో ఉన్న దిశలో హైదరాబాదులో కొన్ని వ్యవస్థ లోపాలు కూడా ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో టౌన్ సర్వే రికార్డ్స్ కూడా లభ్యమయ్యే పరిస్థితి లేదు. అలాంటప్పుడు ఏమి చేద్దామనే ఆలోచనలో ఉన్నారని గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. సర్వే రికార్డ్స్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు ప్రజానీకం గురవుతున్నారు. ప్రత్యేకంగా ఫిజికల్ వెరిఫికేషన్ తోబాటు, డిజిటలైజ్డ్ ఫార్మాట్‌తో ఇంటర్నెట్ ద్వారా ప్రత్యేకంగా ఏ.పి ఆన్‌లైన్ సర్వీసెస్‌లో పెడితే బాగుంటుందని మంత్రి గారికి చెబుతున్నాను.
ఉ 10.10

శ్రీ ధర్మాన ప్రసాద రావు:- అధ్యక్షా, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఈ ఆధునికమైన టెక్నాలజీని అంతా ఉపయోగించుకోవడానికి అన్ని విధాల ప్రయత్నం చేస్తున్నది. ఇప్పటికే హైదరాబాదు సిటీలో SMS మెసేజెస్ ఇస్తున్న వారికి సమాచారం చెప్పడానికి రంగారెడ్డి జిల్లాలో సికిందరాబాదుకు అనుకుని ఉన్న మండల్స్ కొన్ని సెలక్టు చేసి రెవిన్యూ రికార్డులకు సంబంధించిన కాపీస్‌ను ఈజీగా రాజీవ్ ఇంటర్నెట్ సర్వీసెస్ ద్వారా అందించడానికి ప్రారంభించాము. చాలా సక్సెస్‌ఫుల్‌గా జరుగుతోంది. దీనివల్ల కన్స్యూమర్స్‌కు రెవిన్యూ సర్వీసెస్ ఉపయోగించుకునేటువంటి వ్యక్తులకు టైమ్ కలిసి వస్తుంది. ధనం కూడా వృధా ఖర్చు కాదు. కరప్షన్ యాక్టివిటీస్ కొంతవరకు తగ్గించడానికి అవకాశం ఉంటుంది అనే ఉద్దేశ్యంతో ఎప్పటికప్పుడు డిపార్టుమెంటులో అమలు చేయడానికి అవకాశం ఉన్నటువంటి అంత టెక్నాలజీని ఉపయోగించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. విశాఖపట్నం అర్బన్ ల్యాండ్ సీలింగ్‌కు సంబంధించి సమాచారం ఇసిఓ కేంద్రాల ద్వారా అందిస్తున్నాము. అలా కొన్ని చిన్న చిన్న డిఫికల్టీస్ ఉన్నా కూడా కొంత ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటుందని ప్రయత్నం చేయడం జరిగింది. కొత్త వ్యవస్థ రూపొందిస్తున్నారా అంటున్నారు. తప్పకుండా అది పరిశీలిస్తున్నాము. ఎప్పటికప్పుడు వస్తున్నటువంటి టెక్నాలజీని అంతా ఉపయోగించుకుని మరింత సేవలు అందించడానికి వీలుగా రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌ని రూపాంతరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. నిజామాబాద్‌లో చేపట్టిన Lan Information System ఏదైతే ఉన్నదో ఇది పైలట్ ప్రాజెక్ట్. రు.20 కోట్లు ఖర్చుపెట్టాలని డెసిషన్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని ఇప్పటికే ప్రారంభించడం జరిగింది. ఇది దేశంలోనే మొట్టమొదటిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టు. ఇది బహుళార్థక ప్రయోజనాలను ఆశించి చేస్తున్నటువంటి ప్రాజెక్టు కనుక అంతా సక్సెస్‌ఫుల్‌గా జరుగోతందని రుజువైతే రాష్ట్రం అంతా అమలు చేయడానికి వీలు ఉంటుంది. నిజామాబాద్ ప్రాజెక్టు పూర్తి చేయడానికి 20 నెలలు పట్టినా ఆ ప్రయత్నం సక్సెస్‌ఫుల్ అయితే రాష్ట్రం అంతా అమలు చేయగలమని రుజువైతే అది అమలు చేయడానికి పెద్ద సమయం అవసరం లేదు. ఇంకో 20 నెలల్లో రాష్ట్రం అంతా అమలు చేయడానికి అవకాశం వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆ ఉద్దేశ్యంతోనే ఈ పైలట్ ప్రాజెక్టు శాంక్షన్ చేసింది. నిధులు విడుదల చేసింది. వర్క్ చాలా సక్సెస్‌ఫుల్‌గా అమలు జరుగుతుందని మనవి చేస్తున్నాను.

టౌన్ సర్వే ల్యాండ్ రికార్డుల గురించి చెప్పారు. మిగతా చాలా టౌన్స్ అప్‌డేట్‌తో ఉన్నా టౌన్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ మన దగ్గర లేవు. అది చేయడానికి కొద్ది ప్రయత్నం అవసరం. ఇప్పుడు చేస్తున్న ఈ సర్వే సక్సెస్ అయితే ఇన్‌ఫర్మేషన్ ల్యాండ్ సర్వే ఏదైతే నిజామాబాద్‌లో చేస్తున్నామో ఆ పైలట్ ప్రోగ్రామ్ రిజల్ట్స్ వస్తే అన్ని టౌన్స్‌లో చేయడానికి వీలవుతుంది. దానిని పరిశీలిస్తున్నాము. అది కానప్పుడు మాన్యుయల్ సంప్రదాయ పద్ధతిలో చేయడానికి ఉన్న అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుంది. రాష్ట్రంలో గడచిన కాలంలో చాలా నిర్లక్ష్యం కాబట్ట రూరల్ కానీ, అర్బన్ కానీ ఉన్నటువంటి ల్యాండ్ హోల్డింగ్స్‌ని అప్‌డేషన్ చేసే ప్రక్రియ సమగ్రమైన సర్వే చేయడం ద్వారా జరుగుతుంది కనుక ఆ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రయత్నం చేస్తున్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: SMS ద్వారా ఇన్‌ఫర్మేషన్ ఇచ్చే ప్రక్రియ ఎవరైతే వెరాసిటీ ఎస్ఎమ్ఎస్ ఇస్తారో వారికి ఎన్ని రోజుల తరువాత రిప్లయ్ రావడం జరుగుతుంది? వచ్చిన తరువాత దీనికి లీగాలిటీ ఉంటుందా? వీరు ఎస్ఎమ్ఎస్ పంపిన తరువాత కూడా లీగాలిటీ ఈ ట్రాకింగ్ ఎబిలిటీని డెవలప్ చేసే సాఫ్ట్ వేర్ అవసరం ఉంటుంది. ఎందుకంటే ఎవరు పడితే వారు అవసరం ఉన్నా లేకున్నా ఈ కార్యక్రమాన్ని చేపట్టి అనవసరంగా ప్రభుత్వ సమయాన్ని వృథా చేసే క్రమంలో ఉంటారు కనుక ఖచ్చితంగా ఈ ఎస్ఎమ్ఎస్ పరంగా ఏ కార్యక్రమాలు జరగని దిశలో ప్రభుత్వం నడుస్తోందా?

శ్రీ ధర్మాన ప్రసాద రావు:- అధ్యక్షా, ఆబ్జెక్టివ్స్ చాలా స్పష్టంగా ఉన్నాయి దీనిలో. ఇది హైదరాబాదు టౌనుకు సంబంధించినటువంటి ల్యాండ్ రికార్డ్స్. అర్బన్‌కి సంబంధించినటువంటివి క్లియర్‌గా మన దగ్గర ఉన్నాయి. కనుక ల్యాండ్ రికార్డ్ ఏదైతే ఉన్నదో అది ఏ విధమైన టైటిల్ ఎవరికి కూడా మొత్తం ఇవ్వదు. కేవలం మన దగ్గర ఉన్నటువంటి రెవిన్యూ రికార్డ్స్‌లో వారి నమోదు ఉన్నంతమాత్రాన వారికి టైటిల్ రాదు. కానీ సమాచారం ల్యాండ్ రికార్డుల లో ఏమున్నదో ల్యాండ్ ఓనర్స్ తెలుసుకోవడానికి, పర్చేజర్స్‌ను మిస్‌లీడ్ చేయకుండా, ఛీట్ చేయకుండా ఉండడానికి ఇది ఒక సదుపాయం. దీనికి ఖర్చు లేదు. రాష్ట్ర ప్రభుత్వం పరంగా ఫైనాన్షియల్ బర్డెన్ లేదు. అందుచేత ఇది హైదరాబాదు వాసులకు ఖరీదైన భూములు చాలా మోసాలు జరుగుతున్నాయి కాబట్టి ఇది ఒక ఫెసిలిటీ కలిగించాలని ప్రభుత్వానికి ఉంది. రెవిన్యూ డిపార్టుమెంటు దానిని అమలు చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి రెవిన్యూడిపార్టుమెంట్ పరంగా ఇబ్బంది లేదు. తరువాత మెసేజ్ ఇచ్చిన వెంటనే ఇమీడియట్‌గా within few minutes లో మా దగ్గర ఉన్న రికార్డుల నుంచి ఇన్‌ఫర్మేషన్ వస్తుంది. ఎవరైనా ల్యాండ్ ఓనర్స్ వారికి ఉన్నటువంటి సమాచారం ఎస్ఎమ్ఎస్‌లో భిన్నంగా ఉంటే కరక్షన్‌కు కానీ ఇన్‌కార్పొరేషన్‌కు కానీ ఆ ల్యాండ్ ఓనర్‌కి ఇది ఉపయోగపడుతుంది. ఇది యూజ్‌ఫుల్ అని భావించి వినియోగదారుల నుంచి ఇది చాలా ప్రయోజనకరమైన ఫీడ్‌బ్యాక్ అని రెవిన్యూడిపార్టుమెంట్‌కు వచ్చింది.

## హయత్‌నగర్ మండలం, పద్మావతి కాలనీలో మురుగునీటి పారుదల సౌకర్యం

ప్రశ్న నెంబరు 33 (4385)

సర్వశ్రీ చాడ వెంకట రెడ్డి, పి. వెంకట్ రెడ్డి (మునుగోడు), జి. దేముడు (చింతపల్లి), షేక్ నాజర్ వలి (విజయవాడ పశ్చిమ), పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్), ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ)– గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఎల్‌బి నగర్ మునిసిపాలిటీని హయత్ నగర్ మండలం, (కుమ్మరకుంట)పద్మావతి కాలనీ వాసులు డ్రైనేజీ కాలుష్యం మూలంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?

ఆ) ప్రజలు అనేక విజ్ఞప్తులు చేసుకొన్నప్పటికీ, స్థానిక మునిసిపలు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోని విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) ఎగువ కాలనీల నుండి వచ్చే సివరేజి ప్రవాహాన్ని పంపించేందు కోసం పద్మావతి కాలనీ నుండి మదర్ డైరీ వరకు రు.4.00 కోట్ల వ్యయంతో ఒక ట్రంక్ మెయిన్ ను ఇప్పటికే చేపట్టడమయింది. పని త్వరిత గతిన జరుగుతున్నది. త్వరలో పూర్తవుతుంది. ఈ పని పూర్తయినట్లయితే, డ్రైనేజి కాలుష్యం మూలంగా తలెత్తిన సమస్యను అరికట్టడమవుతుంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఔనండీ అని చాలా సింపుల్‌గా సమాధానం చెప్పారు. చాలా బాధాకరమైన విషయం ఏమంటే ఎల్‌బి నగర్ మునిసిపాలిటీ పరిధిలో ఉన్న హయత్‌నగర్ మండలం, పద్మావతి కాలనీలో దాదాపు మూడువేల కుటుంబాలు నివసిస్తున్నారు. అందులో అత్యధికంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులున్నారు. చుట్టుపక్కల కాలనీల నుంచి డ్రైనేజ్ లైన్లను తీసుకు వచ్చి పద్మావతీ కాలనీలోలో వదిలేశారు. అయితే పద్మావతీ కాలనీ నుంచి డ్రైనేజ్ లైన్లు ముందుకు తీసుకు పోకుండా ఓపెన్‌గా వదిలేయడం వల్ల కాలనీలో మురుగు నీరు పారుతోంది. ఆ మురికి నీరు ఇళ్లల్లోకి వస్తున్నది. మురుగు నీరు రోడ్లమీద పారుతున్నందు వల్ల దోమలు విపరీతంగా ప్రబలి అంటు రోగాలకు దారి తీస్తున్నది. భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. ఉప ప్రశ్నకు లేదు అన్నారు. లేదు కాదు. స్వయంగా సురవరం సుధాకర రెడ్డి గారు ఫిర్యాదు చేశారు. అక్కడ కాలనీ వాసులు అందరూ ఫిర్యాదు చేశారు. దాని మీద ప్రభుత్వం మంజూరు చేసింది. అయినా కూడా పనులు చాలా ఆలస్యం అవుతున్నాయి. అక్కడ ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. మునిసిపల్ సిబ్బంది కూడా ఆలస్యంగా స్పందించారు. అందువల్ల నేను కొన్ని ఉప ప్రశ్నలు వేస్తున్నాను. వాటికి సమాధానం చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. పద్మావతీ కాలనీ డ్రైనేజ్ సమస్యలు పరిష్కరిస్తారా? స్పెసిఫిక్‌గా చెప్పండి. సమస్యకు కారణమైన మునిసిపల్ అధికారులపైన ఏమి చర్య తీసుకుంటారు? భూగర్భ జలాలను కలుషితం చేసిన అధికారులను శిక్షిస్తారా, లేదా? స్పెసిఫిక్‌గా మంత్రి గారిని అడుగుతన్నాను.

శ్రీ కోనేరు రంగారావు:- గౌరవ సభ్యులు వెంకట రెడ్డి గారు చెప్పినట్లుగా విషయం వాస్తవమే. ఎందుకంటే అక్కడ జలం చాలా కలుషితం అయింది. చాలా కాలం నుంచి మురుగునీరు వస్తున్నది అన్నది చాలా కాలం నాటి మాట. 2004 మార్చిలో అంతకు ముందు ఉన్న పరిస్థితులను పరిష్కారం చేసి ఒక నిర్దుష్టమైన రూపంతో మురుగునీరుని నివారించడానకి ఎస్టిమేషన్ తయారు చేసి పని ప్రారంభించడం జరిగింది. 5 కాలనీల నుంచి ఈ నీరు వస్తున్నది. అయితే ఆలస్యానికి కారణం అధికారులు మాత్రం కాదు. ఆ కంపెనీ వారు తీసుకున్న తరువాత ఈ పని జరపడానికి ఆర్ అండ్ బి పర్మిషన్ తీసుకోవాలి. ఆర్ అండ్ బి ని క్రాస్ చేసి ఈ మెయిన్ కాలువ రావాలి. అది ఆలస్యం అయింది. అదే విధంగా మైనర్ డ్రైన్స్ నుంచి ఈ డ్రైనేజ్ వెళ్లవలసిన అవసరం ఉంది. వారు కూడా చాలా కాలం పర్మిషన్ ఇవ్వలేదు. అది కూడా పర్మిషన్ తీసుకోవడానికికొంత సమయం పట్టింది. ఎప్పటిలోగా స్పెసిఫిక్‌గా తయారు చేస్తున్నారు అంటే వచ్చే మార్చి ఆఖరు నాటికి ఈ కార్యక్రమం పూర్తి అవుతుంది. ఇక ముందు ఎప్పుడూ కూడా ఎక్కడా కూడా కాలుష్యాన్ని గురించి ఆలోచించవలసిన అవసరం లేదు అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఉ.10.20

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, నేను మంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను. ఇప్పుడు పని ఏ స్టేజ్‌లో వుంది? ఈ పని కాలవ్యవధి దాటినట్లుగా మాకు వార్తలు వస్తున్నాయి. కాంట్రాక్టర్లు కాలవ్యవధి లోపల పని చేయాలి కదా. కాలవ్యవధి దాటిన వారిపై చర్యలు తీసుకుంటారా? మార్చి లోపల చేస్తాము అంటున్నారు. చేయని వారిపై చర్యలు తీసుకుంటారా అని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, మార్చి లోపల తప్పకుండా పని అయిపోతుంది. ఆలశ్యానికి కారణం, డ్రైనేజ్ చాలా నేరోగా వేయవలసి వుంది. కొంత దూరం పోయిన తరువాత కిక్కిరిసిన ఇళ్లు వున్నాయి. కిక్కిరిసిన జనాభా వుంది. మురుగు కాలువ మధ్యలో రాక్ కూడా వచ్చింది. ఇళ్లలో బ్లాస్ట్ చేయడానికి అవకాశం లేదు. అందువల్ల ఆపని చాలా నిదానంగా, ఆలశ్యంగా

చేయవలసిన పరిస్థితి వచ్చింది. అక్కడి ఇళ్లకు, జనాభాకు యిబ్బంది లేకుండా దాన్ని పూర్తి చేయడం జరిగింది. ఈ నెలాఖరు దాకా అంటున్నారు కానీ పని పూర్తయిపోయింది. మార్చ్ నెలలో దాన్ని పూర్తి చేసి, డ్రైనేజ్ పని చేసే విధంగా డిపార్ట్‌మెంట్ చేస్తుంది.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న నం . 4999(34), 4807 (36), 5259(37), లను సభ్యుల అభ్యర్థన మేరకు వాయిదా వేస్తున్నాను.

## నిర్వాసితులకు మాగాణి మిగులు భూముల పంపిణీ

**ప్రశ్న నెం .35( 4423 )**

**శ్రీ గుమ్మడి** నర్సయ్య (ఇల్లందు) – గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కొత్త సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల లక్షలాది ఎకరాల మెట్ట భూమిని మాగాణి భూమిగా మార్పు చేయడం అవుతుందా?

ఆ) భూగర్భ పరిమితి చట్టం అమలుచేయడం ద్వారా అట్టి భూములను సేకరించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ చట్టం అమలుపరచడం వల్ల ప్రభుత్వం ఎన్ని ఎకరాల అట్టి మిగులు భూమిని సేకరించగలుగుతుంది?

ఈ) నిర్వాసిత వ్యక్తులకు అట్టి మిగులు భూమిని కేటాయించే ప్రతిపాదన ఏదయినా వుందా?

**భారీ సాగునీటి శాఖా మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య ): అధ్యక్షా,**

అ) అవునండీ.

ఆ) సీలింగ్ మిగులు భూముల నిర్ధారణను భూగరిష్ట పరిమితి చట్టాన్ని అనుసరించి నిర్ణయించడమవుతుంది.

ఇ) భూమి వర్గీకరణను మెట్ట నుండి మాగాణికి / సేద్యార్హమైన మెట్టకు మార్పు చేసిన తరువాత లభ్యమయ్యే మిగులు భూములను ఇప్పుడే అంచనా వేయడానికి వీలు కాదు.

ఈ ) అవునండీ.

శ్రీ గుమ్మడి నర్సయ్య: అధ్యక్షా, మన రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్న చోట మంత్రిగారు చెప్పినటువంటి సమాధానానికి అనుగుణమైన పరిస్థితులు లేవు. నిర్వాసితులకు, ముఖ్యంగా గిరిజనులు, ఆదివాసీలు, ఇతర పేద వర్గాలకు తగిన నిర్దిష్టమైన ప్యాకేజీని ప్రకటించిన తరువాత నే ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టాలి. కానీ ప్రభుత్వ ఆచరణ అందుకు అనుగుణంగా లేదు. ప్రభుత్వం నిర్వాసితుల విషయంలో రకరకాల ప్రకటనలు చేయడం జరుగుతోంది. ఆదివాసుల పట్ల వివక్ష చూపడం జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఖమ్మం జిల్లాలోని ఆదివాసీ నిరుపేద నిర్వాసితులకు ఎకరానికి రు. 30

వేలనుండి రు. 40 వేల వరకు మాత్రమే నష్టపరిహారంగా చెల్లిస్తామని అంటున్నారు. పోలవరం కాల్వ క్రింది భాగంలోని నిర్వాసితుల విషయంలో రు. 2 లక్షల నుండి రు. 5 లక్షల వరకు ప్యాకేజ్ని ప్రకటించారు. అదే విధంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు క్రింద రు. 1 లక్షా 15 వేల నుండి రు. 1 లక్షా 82 వేల వరకు నష్టపరిహారం చెల్లిస్తున్నారు. గిరిజనుల పట్ల ఈ వివక్ష ఎందుకు? ఈ నిర్వాసితులకు కూడా ఇతర ప్రాజెక్టుల క్రింద నిర్వాసితులకు యిస్తున్న విధంగా, పోలవరం కాల్వ క్రింది భాగంలోని నిర్వాసితులకు యిస్తున్న విధంగా, వారితో సమానంగా నష్టపరిహారం యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఖమ్మం జిల్లా విషయంలో జిల్లా కలెక్టర్గారు ప్రాజెక్టు నిర్వాసితులకు రెండున్నర ఎకరాల మాగాణి, ఐదు ఎకరాల మెట్ట లోపు కోల్పోయిన వారికి భూమికి బదులు భూమిని యిస్తామని, ఆ పైన వున్న వారికి డబ్బు మాత్రమే యిస్తామని కరపత్రాలు వేయించారు. ముఖ్యమంత్రిగారేమో భూమికి బదులు భూమిని యిస్తామని అంటున్నారు. కలెక్టర్ గారు ఒక రకంగా, ప్రభుత్వం మరొక రకంగా చెప్పడం జరుగుతోంది. ఆ విధంగా తేడా ఎందుకు వస్తున్నది? మంత్రిగారు సమాధానంలో భూగరిష్ట పరిమితి చట్టాన్ని అనుసరించి నిర్ణయిస్తామని చెప్పారు. లభ్యమయ్యే భూమిని బ ట్టి అని అన్నారు. నిర్వాసిత గిరిజనులకు ప్రభుత్వం మొదట 49 వేల ఎకరాల భూమిని యిస్తున్నట్లుగా ప్రకటించడం జరిగింది. తరువాత జిల్లా కలెక్టర్ గారు 35 వేల ఎకరాలు మాత్రమే గుర్తించామని చెబుతున్నారు. ఈ తేడాలు ఎందుకు వస్తున్నాయి? ఈ ప్రాజెక్టు క్రింద ముంపుకు గురి అయ్యే భూముల్లో పట్టా భూములు ఎన్ని వున్నాయి? పోడు భూములు ఎన్ని వున్నాయి? 1/70 యాక్ట్ వివాదంలో వున్న భూములు ఎన్ని వున్నాయి? గిరిజనేతరులకు సంబంధించిన భూమిలో పోడు భూమి ఎంత? ఈ వివరాలన్నింటిని ప్రభుత్వం ప్రకటించాలి. మాకు అక్కడి వివరాలు ఏమీ తెలడం లేదు. ఒక పక్క గిరిజనులకు సంబంధించిన ప్యాకేజ్ విషయంలో ఆ ప్రాంతంలో వున్న భూమి,భూసేకరణలో ముంపుకు ఎంత భూమి గురిఅవుతోంది మొదలైన వివరాలు ప్రకటించడం లేదు. ప్యాకేజ్కి సంబంధించి చాలా వ్యత్యాసం వుంది. ఎల్లంపల్లి విషయంలో, పోలవరం కాల్వ క్రింది భూములకు ప్రకటించిన విధంగా గిరిజనులకు కూడా ప్యాకేజ్ ప్రకటించాలని మరొక సారి డిమాండ్ చేస్తున్నాను.ప్యాకేజ్ని ప్రకటించి అమలు చేసిన తరువాతనే ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య గారు , ప్రాజెక్టుల క్రింది మెట్ట భూమి మాగాణి అవుతున్న సందర్భంలో , మాగాణి భూములు ల్యాండ్ సీలింగ్ క్రిందకు వస్తాయా అని అడిగారు. ఆ భూములు ల్యాండ్ సీలింగ్ యాక్ట్ క్రిందకు రావాలంటే ప్రాజెక్టుల ద్వారా సాగునీరు యిచ్చిన తరువాత ఆ భూములు నోటిఫై చేయబడతాయి. సింగిల్క్రాప్, డబుల్ క్రాప్, వెట్ ల్యాండ్ ఈ విధంగా నోటిఫై అయిన తరువాత యిండివిడ్యువల్ హోల్డర్స్ నోటిఫికేషన్తో భూ గరిష్టపరిమితి చట్టం క్రింద ఆబ్జెక్షన్స్ కోరిన తరువకాత, ప్రభుత్వం భూసేకరణను అప్పుడు చేబడుతుంది. నిర్వాసితులకు మిగులు భూమి యివ్వబడుతుందా అని వారు ప్రశ్నించారు. ఇది తేలిన తరువాత అవసరం అయినప్పుడు , ఆరోజు నిర్ధారించిన తరువాత అప్పుడు ఇక్కడే ప్రాజెక్టుల క్రింద యివ్వడానికి ప్రభుత్వం పరిశీలన చేస్తుంది అని చెప్పాను. పునరావాసం క్రింద వ్యత్యాసాలను గురించి వారు చెప్పారు. పునరావాస పథకం ఏప్రిల్ 8, 2005 తేదీ, జీవోయంయస్ నం . 68 ద్వారా చాలా స్పష్టంగా ప్రకటించబడింది. ఇందులో ఎటువంటి అనుమానాలు వుండడానికి ఆస్కారం లేదు.

ఉ.10.30

ఇందులో పొందుపరచబడిన అంశాల మేరకు సంబంధిత జిల్లా కలెక్టర్లు ఇస్తున్నారు Land for Land. This is limited to 1.25 hectares of wet land and 2.5 hectares of dry land. ఈ మాదిరిగా Land for Land, మిగతా భూములకు నష్టపరిహారం ప్రకటిస్తున్నాము. ప్యాకేజ్ చాలా స్పష్టంగా ఉంది. ఇందులో ఏ మాత్రం తేడా ఉండవలసిన అవసరం లేదు, అభ్యంతరాలు ఉండవలసిన అవసరం లేదు.

పోతే నిర్వాసితులకు ఇచ్చే భూముల విలువలకు సంబంధించి ఒక్కొక్క దగ్గర ఒక్కొక్క రకంగా ఉన్నట్లుగా వస్తున్న వార్తలు వాస్తవమే. ఆయా ప్రాంతాల్లో ఉండే భూముల విలువలను బట్టి ప్రజల అంగీకారం మేరకే, భూములు కోల్పోయిన వారి

అంగీకారం మేరకే, కన్సెంట్ అవార్డు మేరకే ఈ ప్రయత్నం జరుగుతున్నది తప్ప, ప్రభుత్వం దగ్గర నిర్బంధ భూసేకరణ చట్టం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఏ ఒక్క ఎకరం కూడా తీసుకోలేదు. ఆయా ప్రాంతాల్లో ఉండే భూముల విలువలను బట్టి ఈ భూసేకరణ జరుగుతోంది. ప్రాజెక్టులతో సంబంధం లేకుండా ఏ ప్రాంతంలో ఏ ధరలు ఉన్నాయో, ఏ ప్రాంతంలో ఏ రకంగా ఉన్నాయో వాటిని బట్టే భూములను సమ్మతి మేరకు తీసుకోవడం జరుగుతోంది. అంతటా యూనిఫామ్ రేట్లు అని ఎక్కడా లేదు. దీనిని గమనించవలసిందిగా కోరుతున్నాను. 1/70 చట్టం క్రింద ఉన్న పోడు భూములు అని, గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజ్ అని ఎక్కడా లేదు. భూమికి భూమి అనే సూత్రం ప్రకారం ప్యాకేజ్ ప్రకటిస్తున్నాము. కాబట్టి ఇందులో ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

శ్రీ గుమ్మడి నర్సయ్య : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో కూడా నాకు వివక్షత కనిపిస్తోంది. మొన్నటి అఖిలపక్ష సమావేశంలో కూడా ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ముంపుకు గురయ్యే భూములు ఎంత ఉంటే, అంత మేరకు ఇస్తామని చెప్పారు. నష్టపరిహారం ఇస్తామన్నారు. అయితే ప్యాకేజ్ ఒక్కొక్క దగ్గర ఒక్కొక్క రకంగా ఉంది. భూమి విలువలను బట్టి ఇస్తామని మంత్రిగారు చెపుతున్నారు. సార్, గిరిజనేతర ప్రాంతాల్లో లక్షల రూపాయల మేరకు ప్యాకేజ్ ప్రకటిస్తున్నారు. గిరిజనుల భూములకు మాత్రం రేటు తక్కువగా ఉంటుందా? తక్కువ ఇవ్వడం ఏమిటి సార్? ఎక్కడ ఎంతెంత భూమి సేకరిస్తున్నారు అనే విషయానికి వచ్చేసరికి మంత్రిగారు సమగ్రమైన వివరణ ఇవ్వడం లేదు. గిరిజనుల, గిరిజనేతరులకు సంబంధించిన భూసేకరణలో పేద వాళ్లు ఉంటే వాళ్ల హక్కులను కాలరాస్తున్నారు. వారిలో వాళ్లకు తగాదాలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి వారి భూముల జోలికి పోకుండా, అటవీభూమి గాని ఇంకొక భూమి గాని, వీరికి సంబంధం లేని భూముల్ని సేకరించి, ప్యాకేజ్ ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గిరిజనుల భూములకు ప్రకటిస్తున్న విలువ తక్కువగా ఉందని అనడంలో వాస్తవం లేదు. ఏ ప్రాంతం అయినా, ఆ ప్రాంతంలో ఉన్న భూముల విలువను బట్టి ధర నిర్ణయించడం జరుగుతుంది. నిర్వాసితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో మిగిలిన వాళ్లను నిర్బంధంగా తొలగించి ఇచ్చే ప్రశ్న ఉత్పన్నం కాదు. ప్రభుత్వ భూములకు గాని, ఇతర ప్రయివేటు భూములకు గాని సాగునీటి వసతి కల్పించి ఇచ్చే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

## అనంతపురం పట్టణంలో సంజీవరెడ్డి స్టేడియం నిర్వహణ

ప్రశ్న నెం. 38(4878)

డా.ఎస్. శైలజానాథ్ (శింగనమల) - గౌ. క్రీడలు, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) అనంతపూర్ పట్టణంలోని సంజీవరెడ్డి స్టేడియం నిర్వహణకు సంబంధించి జిల్లా క్రీడల అభివృద్ధి అధికార వర్గం, పోలీసు శిక్షణ కేంద్రానికి మధ్య వివాదం ఉన్న విషయం వాస్తవమేనా?

(ఆ) జిల్లా అభివృద్ధి అధికార వర్గానికి సంజీవరెడ్డి స్టేడియంను స్వాధీనం చేయాలనే ప్రతిపాదన ఉన్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**కీడలు, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ ఎం.సత్యనారాయణరావు ):**

(అ) లేదండీ

(ఆ)	లేదండీ
(ఇ)	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

డా.ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం కరక్టే. కాకపోతే, పేపర్ల మీద ఉన్న దానిని మంత్రిగారు కరక్టు అనుకుంటున్నారు. 30 సంవత్సరాలుగా ఈ సమస్య జిల్లాలో ఉంది. బహుశా, హోమ్ డిపార్టుమెంట్‌కు, అనంతపురం జిల్లా క్రీడాకారులకు మధ్య వివాదంగా దీనిని పేర్కొనవచ్చు. అనంతపురం జిల్లాలో ఉన్న ఏకైక అవుట్‌డోర్ స్టేడియం ఇది. 1963లో కట్టబడింది. పోలీసు డిపార్టుమెంట్ ఒక్కటే డబ్బులిచ్చి ఈ స్టేడియం కట్టలేదు. స్పోర్ట్స్ డిపార్టుమెంట్ కూడా డబ్బులు ఇచ్చింది. కలెక్టరు అధ్యక్షతన జిల్లా రెవిన్యూ యంత్రాంగం కూడా డబ్బులు ఇచ్చింది. 20 వేల మంది కూర్చొని చూసే విధంగా ఈ స్టేడియం కట్టబడింది. అయితే దాని మేయిన్‌టెనెన్స్‌ను మాత్రం పి.టి.సి. చేతిలో పెట్టారు. గతంలో ఈ పి.టి.సి. రాష్ట్ర పోలీసు అధికారులందరికీ ట్రెయినింగు ఇస్తుండగా, ఈనాడు అది కేవలం ఎస్.ఐ., కానిస్టేబులకే పరిమితమయింది. బహుశా 1987లో with the concurrence of the Home Department ఈ స్టేడియంను జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి ఇవ్వాలని చెప్పి గవర్నమెంట్ ఆర్డర్ రిలీజ్ చేసింది. మరి తరువాత ఏమి జరిగిందో తెలియదు కాని, కొద్ది నెలల కాలంలోనే హోమ్ డిపార్టుమెంట్ ఈ స్టేడియం మాది అని చెప్పడం మొదలుపెట్టింది. దాంతో అనేక రిప్రజెంటేషన్లతో, హోమ్ డిపార్టుమెంట్ ఒక జి.ఓ. ఇష్యూ చేసింది. స్టేడియంలో స్పోర్ట్స్ కౌన్సిల్ వాళ్లు బిల్డింగ్ కట్టుకోవచ్చు, కాని దాని మేయిన్‌టెనెన్స్ మాత్రం మీది కాదు, మాది అంటూ ఇంకొక జి.ఓ. ఇష్యూ చేసింది. కాని వాస్తవానికి ఆ స్టేడియం పి.టి.సి. కనుసన్నల్లో నడుస్తోంది. అందులో క్రీడాకారులు తమ ఇష్ట ప్రకారం ఆడుకోవడాకి వీలుండదు. పి.టి.సి. వాళ్లు తమకు ఇష్టం ఉంటే పర్మిషన్ ఇస్తారు, లేకుంటే లేదు. 2003లో జరిగిన సంఘటన గురించి చెపుతాను...........

మిస్టర్ స్పీకర్ : పూర్తి చేయండి.

డా.ఎస్. శైలజానాథ్ : సార్, ఇది 30 సంవత్సరాల నుండి ఉన్న సమస్య. క్రీడాశాఖ మంత్రిగారు గుర్తు తెచ్చుకోవాలి. 2003లో అప్పటి పి.టి.సి. ప్రిన్సిపాల్‌కు ఇష్టం లేకపోవడంతో స్టేడియంకు తాళాలు వేస్తే, మొత్తం జిల్లా క్రీడకారులు బజారుకు వచ్చి ధర్నాలు చేసి, మరీ ఓపెన్ చేయించుకునే పరిస్థితిని ఇక్కడ గమనించాలి. క్రీడాశాఖ మంత్రిగారి మీద మాకు గౌరవం ఉంది. వారు మాట ఇస్తే చేసి పెడతారు అనే నమ్మకం ఉంది. ఇక్కడ ప్రాబ్లమ్ ఏదీ లేదు. కాకపోతే, జిల్లాలో ఇంకొక స్టేడియం లేదు. మా జిల్లా బాగా వెనుకబడిన జిల్లా. గతంలో ఆ స్టేడియంను హోమ్ డిపార్టుమెంట్ క్రీడా సంఘానికి ఇచ్చింది. కారణాలు తెలియవు కాని, దానిని తిరిగి వెనక్కి తీసుకున్నారు. కాబట్టి, జిల్లా క్రీడాకారుల నిమిత్తం అన్ని హంగులతో మరో కొత్త స్టేడియంను కట్టిస్తారా? కట్టిస్తే ఎప్పటిలోగా కట్టిస్తారు?

శ్రీ ఎం.సత్యనారాయణ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యుల యొక్క అభిప్రాయం నాకు ఇప్పుడు తెలిసిపోయింది ఎందుకు ప్రశ్న వేశారా అని. ఎందుకంటే నేను ఇంతకు ముందే ఆయనతో పర్సనల్‌గా మాట్లాడినపుడు చెప్పాను ఎందుకు వేశావయ్యా ఈ ప్రశ్న, నేను ఎస్పీ తో మాట్లాడాను, కలెక్టరుతో మాట్లాడాను, వారిద్దరి మధ్య డిస్‌ప్యూట్ లేదు, ఎటువంటి ప్రాబ్లమ్ లేదు మేము స్టేడియంలోకి అందర్నీ అలౌ చేస్తున్నాము, వాకర్స్ అసోసియేషన్ వాళ్లను కూడా అలౌ చేస్తున్నామని చెప్పారు. బహుశా గౌ.సభ్యుల అభిప్రాయం ఇంకొక స్టేడియం కావాలనేమో ! కొత్త స్టేడియం కావాలంటే నిధులు కావాలి. ఇప్పటికే స్పోర్ట్స్‌కు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు రూ.38 కోట్లు ఉంటే, దానిని 11 కోట్లకు కుదించారు. ఇప్పుడు అందుకే బడ్జెట్ చదవక ముందే నేనే ముందుగా వెళ్లిపోదామనుకుంటున్నాను. ఇదీ పరిస్థితి. ఇప్పుడేమి చేయమంటారు? నాకూ సానుభూతి ఉంది. పాపం ఆయన ఒక స్టేడియం కావాలని కోరుకుంటున్నాడు. బడ్జెట్‌కు ముందే నేను ముఖ్యమంత్రిగారిని రెక్వెస్టు చేశాను. సార్ స్పోర్ట్స్ విషయంలో 'Our State is a Sports Capital of India' అని నేను చెప్పాను. మా ప్రభుత్వం వచ్చిన తరువాత 8 ఇంటర్నేషనల్

టోర్నమెంట్లు కండక్టు చేయడం జరిగింది. గౌ.ముఖ్యమంత్రిగారు ముఖ్య అతిథిగా వచ్చి వారు కూడా చెప్పడం జరిగింది. Ours is a Sports Capital of India. In spite of the same, since we are giving priority to Irrigation and Agricultural sectors, అగ్రికల్చర్, ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద వారు బాగా కాన్సన్‌ట్రేషన్ చేస్తున్నారు కాబట్టి కొంత అటు ఇటు కావచ్చు. ముఖ్యమంత్రిగారు కూడా నాతో ఏకీభవించి, నేను చేసిన 100 కోట్ల రూ.ల డిమాండ్‌కు వారు అంగీకరించారు. కాని ఉన్న బడ్జెట్‌ను కట్ చేసుకుంటూ పోతున్నారు. కాబట్టి కొద్దిగా ఓపిక పట్టు నాయనా ! నీవు ఏదయితే కావాలనుకుంటున్నావో, దానిని పూర్తి చేస్తాము...

డా.ఎస్. శైలజానాథ్ : సార్, ఒక్క నిమిషం ....

MR. SPEAKER: It is under active consideration. It is a very sporting gesture from the Minister.

డా.ఎస్. శైలజానాథ్ : యాక్టివ్ కన్సిడరేషన్‌లో లేదు సార్. ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను. మాకు ఇంకొక స్టేడియం లేదు. కాబట్టి కొత్త స్టేడియంను ఎప్పటిలోగా కట్టిస్తారు? దానిని కట్టించేవరకు అయినా ప్రస్తుతం ఉన్న స్టేడియం యొక్క మేయిన్‌టెనెన్స్‌ను, దాని మీద అధికారాలను జిల్లా క్రీడాప్రాధికార సంస్థకు బదాలయించే ప్రయత్నం చేస్తారా, లేదా?

ఉ.10.40

శ్రీ ఎం. సత్యనారాయణ రావు : అధ్యక్షా, మెయింటెనెన్సు సరిగానే ఉంది. పోలీసు వాళ్లు అంగీకరించారు. అక్కడ they are allowing also. As regards the Stadium, there is no dispute between the Police and the Sports Authority. What he wants is sanction of a new Stadium. స్పోర్ట్సు వాళ్లకు ఎలాంటి ప్రాబ్లెమ్సూ లేవు. అక్కడ ఆఫీసు కూడా పెట్టారు. అన్ని యాక్టివిటీస్ సరిగానే జరుగుతున్నాయి. మా రోశయ్య గారు వారి పుణ్యమా అని మాకు కాస్త బడ్జెట్, డబ్బు ఇస్తే, ఇదిగో మా రాములు గారు స్విమ్మింగ్ పూల్ కావాలంటున్నాడు, అటువంటివి అన్నీ పూర్తి చేస్తాను.

## ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యుల నిర్లక్ష్య వైఖరి

ప్రశ్న నెం.39(5231)

శ్రీ పి. కేశవ్, శ్రీ ఎన్. జనార్దన రెడ్డి, శ్రీ సిహెచ్. సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు) – గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సిబ్బంది నిర్లక్ష్య వైఖరి వల్ల రోగులు ఇబ్బందులు పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ;

ఆ. ఈ విషయంలో ప్రభుత్వం ఏ విధమైన చర్యలను చేపట్టని విషయం వాస్తవమేనా?

**ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య) :**

అ. కొన్ని సంఘటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి.

ఆ. ప్రభుత్వం దృష్టికి వచ్చిన అన్ని కేసుల విషయంలోనూ సత్వరమే క్రమశిక్షణా చ ర్యను తీసుకోవడమయింది. అదే సమయంలో ఆసుపత్రి సేవలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవడ మవుతున్నది.

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సర్, మంత్రి గారు చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. ఇదే సమాధానం ఇప్పటికి మూడు శాసన సభ సమావేశాలలో చెప్పారు. ఆసుపత్రులలో నెగ్లెక్టు మీద ఇదే శాసన సభలో చర్చకు వచ్చినపుడు ఇదే సమాధానం ఇచ్చారు మంత్రి గారు. ఒకసారి రాష్ట్రంలోని ఆసుపత్రుల పరిస్థితిని చూస్తే ఇంత దయనీయమైన స్థితి గత 50 సంవత్సరాలలో ఎప్పుడూ లేదు. ఆసుపత్రులకి రోగులు పోవడానికి భయపడుతున్నారు. ఇలా అన్నది వేరే ఎవరో కాదు, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి గారే కన్ఫర్మ్ చేశారు. మొన్న రెవ్యూ మీటింగు పెట్టిన రోజున ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆసుపత్రి సూపరింటెండెంట్లుతో ముఖ్యమంత్రి గారు అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల తీరు అధ్వాన్నంగా ఉంది. వాటి వైపు పోవడానికే మనసు పెట్టడం లేదు, అనేక సమస్యలతో సతమతమవుతున్నారు, ప్రభుత్వ ఆసుపత్రులలో పరిశుభ్రత కరువవ్వడం వల్ల రోగులు ఆసుపత్రికి రావడానికే జంకుతున్నారు అన్నారు. సార్, వారు వాస్తవాన్ని చెప్పినందుకు అప్రిషియేట్ చేస్తున్నాను. దీనిని స్ఫూర్తి గా తీసుకోవలసిన మంత్రి గారు అలా తీసుకున్నట్లు కనపడటం లేదు. ఏదో క్రైసిస్ వస్తే రెవ్యూ పెట్టడం, ఒక సంఘటన జరిగితే వాటికి ఎవడినో బాధ్యుడిని చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం తప్ప ఆ సంఘటనకు దారి తీసిన పరిస్థితులు ఏమిటి, వాటిని సరి చేయడానికి చర్యలు ఏమి తీసుకోవాలి, భవిష్యత్తులో ఇటువంటివి జరగవు అనే పరిస్థితి రోగులకి చెప్పి, వారిలో కాన్ఫిడెన్సు ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. కాని ప్రభుత్వం ఇదేమీ పట్టించుకోవడం లేదు.

రూ.1800 కోట్లు బడ్జెటు ఉంటే అందులో రూ.1600 కోట్లు జీత భత్యాలకు, రూ.100 కోట్లు మందులకు, మరో రూ.100 కోట్లు ఇతర ఖర్చులకు పెడుతున్నారు. కాని సమస్యలు ఎక్కడ ఉన్నాయో, వాటికి మూల కారణం ఏమిటో కనుక్కునే వైపు పోవడం లేదు. ఆ సెక్టారుకు ఒక మంత్రి లేడు. గత 9 ఏళ్లలో రాష్ట్రంలో ఆసుపత్రి సెక్టారుకు ఎంతో ఇన్‌ఫ్రాస్ట్రక్చరు క్రియేట్ చేశారు. ఎంతో చేశారు. ఈ రోజు పరిస్థితికి వస్తే కనీసం ఒక రెవ్యూ లేదు. ఎన్ని రెవ్యూలో తెలియని పరిస్థితి.

రాష్ట్రంలో నెలకొన్న సంఘటనలని తమ దృష్టికి తెస్తాను. ( తమ వద్ద గల కాగితాలను చూసి చదివేరు) 'కరీంనగరు దవాఖానాలో నిలబడే ప్రసవం, పగిలిన పసిగుడ్లు'. ఒక లేడీ అడ్మిషను కోసం రెండున్నర గంటల సేపు నిలబడితే, ప్రసవించి కింద పడిన ఇద్దరు పిల్లలు మృతి చెందారు. ఇంతకన్న దారుణమైన సంఘటన మరొకటి ఉంటుందా? 'గాంధీలో ఏందీ ఘోష '. వంద కిలోమీటర్ల నుంచి తండా వాళ్లు వచ్చి, అడ్మిషను ఇవ్వనందుకు తల్లే నడిరోడ్డు మీద ప్రసవం చేయించింది. పత్రికలలో పతాక శీర్షికలలో వచ్చింది. 'పసికందును బలికొన్న ఆసుపత్రి' .

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అడగండి కేశవ్ గారూ.

శ్రీ పి. కేశవ్ : దయచేసి కొంచెం టైము ఇవ్వండి. అన్ని కశ్చన్సునూ ఫాలో అవుతూ వచ్చాను. వారు ఎంత టైము తీసుకున్నారో చూడండి. ఇది మొత్తం రాష్ట్రానికి సంబంధించినది. 'నీలోఫర్ ఆసుపత్రిలో Prime Hospital for Child Health & Care అని చెప్పుకునే ఆసుపత్రిలో పశికందులు మాడి మసైపోయే పరిస్థితి. ' అమ్మా, నేను బ్రతికే ఉన్నాను . బ్రతికి ఉన్న బిడ్డను చనిపోయిందని చెప్పి గుడ్డలలో చుట్టేసిన ప్రభుత్వ ఆసుపత్రి వైఖరి. ' అయినా గవర్నమెంటు స్పందించడం లేదు. అందువల్ల హైకోర్టు సూమోటుగా కేసు తీసుకున్న పరిస్థితి. 'కడుపు కోస్తారు, కిడ్నీలు కొట్టేస్తారు' ఇదీ ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి. వైద్య ఆరోగ్య శాఖకు ప్రభుత్వం అంటే భయం లేదు. కోర్టు లంటేనే భయం. ఆసుపత్రి అంటేనే భూతం, అటువైపు వెళ్లాలంటేనే భయం అని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న అడగండి.

శ్రీ పి. కేశవ్ : పరిస్థితిని వివరించకుంటే ఎట్లా సార్? రాష్ట్ర ప్రజలందరికీ సంబంధించిన అంశం ఇది. ఉదయం నుంచి ప్రశ్నలకు సభ్యులు ఎంతెంత సమయం తీసుకున్నారో తమరు చూడాలి.

' చేతకాక చేతులు ఎత్తేసిన సర్కారు'. రాష్ట్రంలో పరిస్థితులు ఇలా ఉన్నాయి. దీనికి కారణం ప్రభుత్వమే. పేషెంట్సును అనాల్సిన పరిస్థితి లేదు. ప్రధానంగా నర్సుల రిక్రూట్‌మెంటు జరగడం లేదు. ఆపేశారు. నాల్గవ తరగతి ఉద్యోగుల రిక్రూట్‌మెంటు ఆపేశారు. హాస్పిటల్ మెయింటెనెన్సుకు ఇవ్వవలసిన బడ్జెటు ఇవ్వడం లేదు. యూజర్ ఛార్జీల కాంపెన్సేషన్ ఇవ్వవలసినది 3 క్వార్టర్ల తర్వాత వచ్చే పరిస్థితి ఉంది. ఈ రకంగా ఉన్న పరిస్థితులలో ఇంకా సజావుగా ఉందని ఎవరిని నమ్మించడానికి ప్రయత్నం చేస్తున్నారు?

ఒక్క పువ్వు తెచ్చారు రోశయ్య గారు ఈ ఉదయం సభలోకి. ఎవరి చెవుల్లో పెట్టడానికి? బడ్జెటుతో రాష్ట్ర ప్రజలందరికీ పెడతారేమోనన్న అనుమానం ఉంది. సిన్సియర్‌గా చెబుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వైద్య రంగం పట్ల ప్రేమ లేదని స్పష్టంగా వ్యక్తీకరణ అవుతోంది.

ఒక మంత్రి ఈ శాఖకు ఉన్న పాపాన పోలేదు. రోశయ్య గారు పెద్దలు. ఆర్థిక శాఖ బరువైనదైనా వారు చాలా సమర్థులు. రాష్ట్రంలో ఆసుపత్రుల విషయంలో డేటుడే బేసిస్ మీద ఒక మినిస్టరు ఉండాలి. వారు ఎంతమేరకు జస్టిఫై చేసుకోగలరు? ఒక సంఘటన జరిగినపుడు నలుగురినీ సమావేశ పరచి చేతులు దులుపుకుంటారు. గాంధీ హాస్పిటల్ వరండాలో డెలివరీ అయింది ఒకామెకు. నిన్న న్యూస్ పేపర్లలో వచ్చింది. ముసలి వాళ్లకు ట్రీట్‌మెంట్ చేయడానికి కట్టకట్టి రోడ్డు మీద పడేశారు. తీరా టీవీ వాళ్లు కెమేరాలు పుచ్చుకు వెళ్లే సరికి మళ్లీ హాస్పిటల్లో పడేశారు. ఏం జరుగుతోంది? గవర్నమెంటుకు, ఆసుపత్రి సూపరింటెండెంట్సుకు రోగుల బాధలను పట్టించుకునే తీరిక లేదు. నేను కోరేది, దీనికి కంటిన్యువస్‌గా మానిటర్ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? రోశయ్య గారు ఇన్సిడెంట్ మీద రెస్పాండ్ అయ్యామన్నారు. రెస్పాండ్ కావడం కాదు. ఇలాంటివి వందల వేల సంఘటనలు ఆసుపత్రులలో జరుగుతున్నాయి. వందల వేల హాస్పిటల్సు ఇటువంటివి ఉన్నాయి. వాటిని మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? మీరు కేటాయించిన దానిలో బడ్జెటు పెంచే ఆలోచన ఉందా? రూ.1800 కోట్లు బడ్జెటు ఇస్తే రూ.1600 కోట్లు జీతభత్యాలకు పోతున్నాయి. వంద కోట్లు మందులకి పోతున్నాయి. మరో వంద కోట్లు మెయిన్‌టెనెన్సుకి పోతున్నాయి. దీనిని పెంచే ఆలోచన ఉందా?

( అధికార పక్షానికి చెందిన ఒక గౌరవ సభ్యుడి నుంచి అంతరాయం)

రోగులు చనిపోవాలని కోరుకుంటున్నారా మీరు?

సిబ్బంది కొరత ఉంది. నర్సుల రిక్రూట్‌మెంటు లేదు. క్లాస్ 4 వారి రిక్రూట్‌మెంటు చేసే ఆలోచన ఉందా? రోశయ్య గారిని రెక్వెస్టు చేస్తున్నాను. గత చరిత్రలోకి పోకుండా, నేను శాసన సభ నిబంధనలు చదివితే బాగుండదు కనుక, ఈ ప్రభుత్వం ఏం చేయాలనుకుంటోందో రిఫర్ చేయాలి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులు కేశవ్ గారు చివరి మాటా చాలా చక్కగా చెప్పాడు. గత సంగతులు చెప్పవద్దని అన్నాడు. ఎందుకంటే గతంలో ఎలా నిర్వహించారో చరిత్ర చెబితే ఇం దాకా చెప్పినవన్నీ దిగమింగాల్సి వస్తుంది. మీ కోరికను అంగీకరించి, గతంలోకి వెళ్లడం లేదు గానీ, అధ్యక్షా, వాస్తవాలు అంగీకరించే ధైర్యం ఉండాలి. మా ప్రభుత్వానికి ఆ ధైర్యం ఉండబట్టే ముఖ్యమంత్రి గారు కలెక్టర్ల సమావేశంలో, సూపరింటెండెంట్ల సమావేశంలో మాట్లాడినపుడు మీ పద్ధతి మార్చుకోవాలన్నారు. ఒక మాట మనవి చేస్తాను. మేము వచ్చిన 21 మాసాలలో అపాయింట్ చేసిన వారు కాదు వాళ్లు. ఇదివరలో అపాయింట్ అయిన వారు తమ సర్వీసులను కొనసాగిస్తున్నవారు. ఒక సంఘటన జరిగేక తర్వాతి చర్య తీసుకోవడం ఒక విధానం. అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడమని పదే పదే ఉన్నతాధికారులకు చెప్పడం జరిగింది. డాక్టర్సుకు చెబుతున్నాం. మొన్న 30–31 తేదీలలో కలెక్టర్సు సమావేశం జరిగింది. సాధారణంగా రెవెన్యూ మేటర్సును డిస్కస్ చేస్తారు. కాని వైద్యం గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని కలెక్టర్సును రిక్వెస్టు చేశాము. వారికి రుటీన్‌గా వంద పనులుంటాయి. కలెక్టర్సు డ్యూటీస్ మాకు తెలుసు. తలకు మించిన భారం ఉంటుంది. అయినప్పటికీ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి చొరవ తీసుకోండి. కొంచెం సమయం కేటాయించండి, మీరు జిల్లాలకు టూర్సు వెళ్లినపుడు దయచేసి ఆసుపత్రులను 5 నిమిషాలు సందర్శించి చూడండి అని చెప్పాము.

కేశవ్ గారన్నారు, రిక్రూట్‌మెంటు లేదనారు. కేశవ్ గారి వంటి వారు అలా మాట్లాడితే ఎలా? 1200 మంది స్టాఫ్ నర్సులు, పారా మెడికల్ స్టాఫ్‌ను రెగ్యులర్ పే స్కేల్సు మీద నియమించడానికి నోటిఫికేషన్ ఇచ్చాము. డాక్టర్సును వెయ్యి మందిని రిక్రూట్ చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించాం. 250 గైనకాలజిస్టులను రిక్రూట్ చేస్తున్నాం. వారు 9 ఏళ్ల కాలంలో రెగ్యులర్‌గా ఎపాయింట్ చేశారా? మా సంగతి చెప్పవద్దన్నారు. చెప్పను.

ఉ 10 . 50

కానీ ఒక మాట మర్చిపోవద్దు . ఉన్న పరిస్థితులను ఓవర్‌నైట్ మేమేదో అల్లా ఉద్దీన్ అద్భుత దీపంలాగా మార్చగలము అనడంలేదు . పరిస్థితిని మెరుగుపరచడానికి శతవిధాల ప్రయత్నం చేస్తున్నాము . డిపార్ట్‌మెంట్‌ను మెడికల్ ఎడ్యుకేషన్, ఎడ్మినిస్ట్రేషన్, హెల్త్ అని మూడుగా బైఫర్‌కేట్ చేసి అటునుండి ఇటు, ఇటునుండి అటు మారే పద్ధతికి స్వస్తిచెప్పి ఎడ్మినిస్ట్రేషన్‌లో మేజర్‌కు ఒక హాస్పిటల్ ఇచ్చే పద్ధతి ఉండాలని అనుకుంటున్నాము . గాంధీ హాస్పిటల్ చాలా ప్రెస్టేజియస్ హాస్పిటల్ రు . 185 కోట్ల ఖర్చుతో మీకాలంలో నిర్మాణం చేశారు . బయట నుండి చూస్తే కళ్లకు ఇంపుగా కనిపిస్తుంది . తాజ్‌మహల్‌ను తలపింపజేస్తుంది . పది లిఫ్టులు పెడితే ఏడాదిలోపల 9 పనిచేయడంలేదు . ఏమిచేశారు ? మేము వచ్చిన తరువాత చెడిపోయిన లిఫ్టలను ఎవరు పెట్టారు, ఎందుకు అనేదానికంటే బాగుచేసి ప్రజలకు సేవచేయాలని ప్రయత్నం చేశాము . రు . 18 కోట్లు ఉస్మానియా అభివృద్ధికి, మరొక రు . 18 కోట్లు గాంధీ హాస్పిటల్ అభివృద్ధికి నాబార్డు ద్వారా ప్రత్యేకంగా కేటాయించి వసతులు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము . వారు చెప్పిన ఇన్సిడెంట్స్ ఉన్నాయి, ఆ వివరాలు నా దగ్గర కూడా ఉన్నాయి . కొందరి నిర్లక్ష్యం క్షంతవ్యం కాదు . నిర్లక్ష్యం ఉన్నమాట వాస్తవం . నిర్లక్షంగా ఉన్నవారిపైన చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము . డాక్టర్లకు నిర్లక్ష్యం కూడదు అని మీరు, నేను, శాసనసభ్యులు, ఇంకా ముఖ్యమంత్రిగారు స్వయంగా డాక్టరు అయివుండి అనేకసార్లు చెబుతున్నారు . అలా కాకుండా నిర్లక్ష్యానికి చోటు లేకుండా ఏదన్నా మార్గం ఉంటే దయచేసి చెప్పండి దట్ విల్ .................... మీ సజెషన్ అమలుచేయడానికి తయారుగా వున్నాము . 21 మాసాలు అస్తవ్యస్థం అయింది . కంట్రాక్టు డాక్టర్లు వెయ్యి మంది ఉంటే వారిని కొనసాగిస్తూ, ఏజన్సీ ఏరియాలలో 153 వేకెన్సీలు ఉంటే స్పెసిఫై చేసి అదనంగా వారికి రు . 3000 ఏజెన్సీ ఎలవెన్స్ ఇస్తామని ప్రకటన చేస్తున్నాము . చేతనైనంత కృషి చేస్తున్నాము . తప్పిదాలు లేవని బుకాయించే స్థితిలో లేను . ఉన్న వాస్తవాలు అంగీకరిస్తున్నాను . మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తున్నాము . మెరుగుపరచే దిశగా ప్రతిపక్ష సభ్యులను సలహా

అడుగుతున్నాము .డాక్టర్లు సభ్యులను సలహా అడుగుతున్నాము . మీరు కూడా ఏమన్నా ఉంటే చెబితే అమలుచేయడానికి మాకు ఎటువంటి భేషజాలు లేవు .

శ్రీ పి . కేశవ్ : సార్, నేను సెసిఫిక్‌గా అడిగిన ప్రశ్నకు ఏదన్నా సమాధానం వచ్చింది అని తమరు భావిస్తున్నారా ? సుదీర్ఘమైన ఉపన్యాసం వారు చేశారు . If the Hon'ble Speaker is satisfied, I will sit. స్పెసిఫిక్‌గా 4 ప్రశ్నలు అడిగితే ఒక్కదానికైనా సమాధానం చెప్పారా ? ఎట్లా సార్ ? ఎట్లా ఇది ? గత చరిత్ర గురించి చెబుతున్నారు . మీరు 12 వందల నర్సులను రిక్రూట్ చేయడానికి నోటిఫికేషన్ ఇచ్చామని అన్నారు . 21 నెలల నుండి నోటిఫికేషన్ ఇస్తే చేయవద్దని ఎవరు ఆపారు ? ఎవరు చెప్పారు పిలవవద్దని ? వాళ్లే నోటిఫికేషన్ అబేయన్స్‌లో పెట్టారు . గొప్పగా పిలిచినట్లు వారు సేవలలోకి వెళ్లినట్లు ఎస్టాబ్లిష్ చేసే ప్రయత్నం చేస్తున్నారు . మాటల గారడీ కాదు . రెగ్యులర్‌గా ఏమి చేస్తునారు . గత ప్రభుత్వం 4907 డాక్టర్లను, 4977 నర్సులను, 7599 పారా మెడికల్ సిబ్బందిని రిక్ర్యూట్ చేసింది . తమరు ఎంతమందిని చేశారు ? ప్రభుత్వం మీ వైపు పెట్టుకుని సరైన సమాచారం ఇవ్వకుండా తప్పుదోవ పట్టిస్తున్నారు . రోశయ్యగారికి ఒక హ్యాబిట్ ఉంది . ఎంతసేపు ఆ రోజులలో మేము అది చేశాం, ఇది చేశాం అని మేము చేసింది జస్టిఫైడ్ అని కాదు అని చెబుతారు . . హాస్పిటల్ సేవలు మెరుగుపడ్డాయా అని సిన్సియర్‌గా ఆరోపణలు చేయకుండా అడుగుతున్నాను . డాక్టరు ముఖ్యమంత్రిగా వున్న రాష్ట్రంలో మెరుగైన వైద్యసేవులు అందించే దిశగా గత ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసింది . డాక్టర్ల కొరత ఉంటే రిటైరైన వారిని, కంట్రాక్టు పద్ధతిలో తీసుకుంటే కాదని ఎవరు అనడంలేదు . సమస్యల పరిష్కారానికి చర్చ మాని వేసి ఫర్‌దర్‌గా ఆరోపణలు చేయడం ఏమిటి ? మేము అడిగింది స్పెసిఫిక్‌గా సేవలు మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలపై కమిటీ వేశారా ? గైడ్‌లైన్స్ ఫిక్స్ చేశారా ? రిపీట్ అవుతున్నా ఏమిచేస్తున్నారు అని అడుగుతున్నాను . 4 ఇన్సిడెంట్స్‌లో డాక్టర్లను సస్పెండ్ చేశాము, వారు నిర్లక్ష్యంగా ఉన్నారు అన్నారు . ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం . బడ్జెట్ పెంచే ప్రతిపాదన ఉందా లేదా ? మెయిన్‌స్టెనెన్స్ నిధులు పెంచే ఆలోచన ఉందా లేదా ? సిబ్బంది కొరత ఉంది నర్సుల రిక్ర్యూట్‌మెంట్‌కు ఏమిచర్యలు తీసుకుంటారు ? నాలుగవ తరగతి ఉద్యోగులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారు ? చందనాఖాన్ కమిటీ రిపోర్టు ఇచ్చింది . దానిని ఏమిచేస్తున్నారు ? నీలోఫర్ హాస్పిటల్లో సంఘటన జరిగి రెండు నెలలు అయింది . పసిబిడ్డ కరంటు షాక్‌తో మాడిపోయాడు . ఇప్పటివరకు యాక్షన్ తీసుకోకపోతే హైకోర్టు స్యుమోటోగా టేకప్ చేసింది ? గవర్నమెంట్ ఏమి చేసింది ?

శ్రీ కె . రోశయ్య : కేశవ్‌గారు తనను తాను కాంట్రడిక్ట్ చేసుకుంటున్నారు . గతం గురించి చెప్పవద్దని హితవు చెప్పారు . వెరీ గుడ్ . నేను పోను అన్నాను . గత 9 ఏండ్ల నుండి ఏమి చేశారో మొత్తం వివరించారు . క్వశ్చన్, ఆన్సర్‌కు సమాధానమా లేక ప్రశ్న వేసి వారు గత 9 ఏండ్ల నుండి సాధించిన ప్రగతి గురించి సమీక్షా సమావేశమా ? స్టాఫ్ నర్సులు గానీ , నర్సులు గానీ 1200 మందిని రిక్ర్యూట్ చేస్తున్నాము . అది ఆపివేయలేదు . 1000 మంది డాక్టర్లు మీరు చేసిన అపాయింట్‌మెంట్స్ most of them are not on regular pay-scales only on contractual appointments. మేము ఆ కాంట్రాక్చుయల్ అపాయింట్‌మెంట్స్ కొనసాగిస్తూ, ఆల్టర్నేటివ్‌గా మన పేస్కేల్స్ ఎట్రాక్టివ్‌గా లేవని చాలామంది డాక్టర్లు రావడం లేదు . రు . 13000 పేస్కేలు ఉంటే, అదనంగా నెలకు స్పెషల్ పే రు . 10 వేలు ఇస్తాము రమ్మని గైనకాలజిస్టులను కోరుతున్నాము . 1200 మందికి గాను 1000 మందిని రిక్ర్యూట్ చేశాము . డా క్టర్ల రిక్ర్యూట్‌మెంట్ 8 వందల పై చిలుకు వస్తే రిక్ర్యూట్ చేశాము . ఏజెన్సీ ఏరియాలలో సిబ్బందిని రిక్ర్యూట్ చేస్తే ఏజెన్సీ ఎలవెన్స్ ఇస్తే వస్తున్నారు . అపాయింట్‌మెంట్ ఆర్డరు తీసుకుని 10 సంవత్సరాల బాండ్ ఎగ్జిక్యూట్ చేసినట్లు చేసి వారం రోజులు కాకుండా అక్కడ ఉండదు, ఉస్మానియాకు ఇవ్వాలని అంటున్నారు . మన మిత్రులు డాక్టరు అడుగుతున్నారు అంటారు . ఇది కష్టం అని నేను చెప్పవలసి వస్తున్నది . ఏజెన్సీ ఏరియాలకు రిక్ర్యూట్ చేయబడిన వారు గాంధీ, ఉస్మానియాకు వస్తే కుదరదని చెబుతున్నాను . టీచింగ్ లైన్ వీక్‌గా ఉంది . ఓవర్‌నైట్ దానిని పెంచడానికి వీలులేదు . అందులన పి. జి

కోర్సుల ఎడ్మిషన్లు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము . బడ్జెట్‌ల పెంపుదల చేస్తున్నారా అని అడిగారు . ఉన్న పరిస్థితులలో అంతో, ఇంతో పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము రు . 165 కోట్లు నాబార్డు నుండి తెచ్చి టీచింగ్ హాస్పిటల్స్ ఉస్మానియా, గాంధీ, ఎడిషన్స్, ఎక్విప్‌మెంట్ కోసం చేస్తున్నాము . నాలుగవ తరగతి సిబ్బందికి సంబంధించి వేరెవర్ ............... అవుట్‌సోర్స్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము . మెడికల్ షాపులు ఒకొక్క హాస్పిటల్‌కు ఒకొక్క విధంగా ఎగ్రిమెంట్ ఉంది . ఒక హాసిటల్లో 1 ఉంటే ఒక హాస్పిటల్లో 2, 3 ఉంటున్నాయి . ఒక షాపుకు రు . 3 వేలు తీసుకుని 2017 వరకు, రు . 84 వేలు తీసుకుని 2007 వరకు రు . 1లక్ష , 30 వేలు తీసుకుని 2006 వరకు ఈ విధంగా అసంఘటితంగా ఉన్నాయి . ఎవరినో నిదించడానికి చేసే ప్రయత్నం కాదు మీ అందరి సలహా తీసుకుని ఇది ఇంప్రూవ్ చేద్దాము . ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి చాలా కృషి చేయాలి . దీనిని తప్పకుండా కొనసాగిస్తామని మనవి చేస్తున్నాను .

ఉ.11.00

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: It has been adequately answered. Kindly cooperate with the Chair. Please resume your seats.

SRI P. KESHAV: We want to make a protest.

MR.SPEAKER: Yes, you can protest.

శ్రీ పి.కేశవ్ : సర్, ఈ ప్రభుత్వానికి వైద్య రంగం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వుందని మనకు అర్థమవుతోంది. పచ్చి బాలెంతలు వైద్యం అందక అల్లాడుతున్నారు. గర్భిణీ స్త్రీలు రోడ్ల మీద ప్రసవాలు చేస్తున్నారు, నడి బజార్లలో కూడా ప్రసవాలు జరిగిపోతున్నాయి . జరిగిన సంఘటనల పట్ల ఎవరినో సస్పెండ్ చేస్తున్నారు, చేతులు దులుపుకుంటున్నారు తప్ప జరిగిన తప్పిదాన్ని సరి చేయడానికి ప్రభత్వం ప్రయత్నం చేయడం లేదు. కనీసం పేదవాడు సర్కారు దవాఖానాకు వెళ్లే పరిస్థితులను ఈ ప్రభుత్వం తీసుకు రాలేకపోతోంది. ఈ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య ధోరణికి నిరసన తెలియజేస్తూ మేము కూర్చుంటున్నాము.

(Interruptions)

MR.SPEAKER: Q.No.40(4555) is postponed

## జీరో అవర్

శ్రీ కె.లింగయ్య : సర్, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మునిసిపల్ ప్రాంతాలలో, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లను అందరినీ ఒకే గొడుగు క్రిందకు తీసుకువచ్చి, వారికందరికీ సర్వీస్ రూల్స్‌ను ఒకే రకంగా వర్తింపజేసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అయినప్పటికీ, మారు మూల గిరిజన ప్రాంతాలలో పని చేస్తున్న లెక్చరర్లు మరియు టీచర్లకు మునిసిపల్ ప్రాంతాలలో, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లతో సమానంగా హెచ్.ఆర్.ఎ., మరియు ఇతర సౌకర్యాలు లభించడం లేదు. మరి అటువంటప్పుడు అందరికీ ఒకే విధమైన సర్వీసు నిబంధనలను రూపొందించి ఉపయోగమేముంది ? మునిసిపల్ ప్రాంతాలలో, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లతో సహా మారుమూల ప్రాంతాలలో పని చేస్తున్న లెక్చరర్లు, టీచర్లకు కూడా హెచ్.ఆర్.ఎ., మరియు ఇతర సౌకర్యాలు కలుగజేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఫైల్‌పై సంతకం పెట్టినప్పటికి, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వుండి, దానిని పట్టించుకోవడం లేదు. మరి గిరిజన పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల పట్ల ప్రభుత్వం ఈ విధంగా ప్రవర్తించడం చాలా శోచనీయం, దానిని మేము వ్యతిరేకిస్తున్నాము. మరి ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టిన ఫైల్‌ను తెప్పించుకుని, మునిసిపల్ ప్రాంతాలలో పని

చేస్తున్న ఉపాధ్యాయులు మరియు అధ్యాపకులతో సమానంగా గిరిజన ప్రాంతాలలోని పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులూ మరియు అధ్యాపకులకు హెచ్.ఆర్.ఎ., మరియు అన్ని ఇతర సౌకర్యాలు కలుగజేయాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : సర్, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రిగారికి పంపిస్తాను.

శ్రీ జి.ఎస్.ఎస్.ఎస్. శివాజీ (సోంపేట) : సర్, నేను తమరి ద్వారా ఈ సభ దృష్టికి తీసుకురాదలచిన అంశం హోం మంత్రి గారికి సంబంధించిన అంశం. రాష్ట్రంలో శాంతిభద్రతలకు సంబంధించి, హైదరాబాదులో జరిగిన ఇస్యూకు ఒక రూల్, విశాఖపట్నంలో జరిగిన సంఘటనకు ఒక రూల్ వర్తింపజేస్తున్నట్లుగా ప్రభుత్వం యొక్క పని తీరు అన్ని పత్రికలలో వచ్చిన విషయం మీ దృష్టికి తీసుకురాదలచాను.

మొన్న మన సిటీలో జరిగిన సంఘటనకు సంబంధించి ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకుందో మనం పేపర్లలో చూసాము, దాని మీద ఇక్కడ కూడా అలజడి జరిగింది. సర్, నిన్న విశాఖపట్నం – 1 నియోజక వర్గంలో జరిగిన ఉప ఎన్నిక సంఘటనలో కళ్ల ముందే, వందలాది మంది చూస్తూ వుండగా, ఒక గౌరవప్రదమైన వ్యక్తి, అధికార పార్టీ శాసన సభ్యుడు, ఒక మైనారిటీ మహిళ మీద తుపాకీ గురి పెట్టడం జరిగింది. ఆ సంఘటనపై పోలీసులు కేసు బుక్ చేసారు, ఆయనను తీసుకుని వెళ్లారు. ఆ వ్యక్తి కూడా తప్పు చేసినట్లుగా అంగీకరించారు. ఆ తరువాత ఆయనను హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లారు. అరెస్ట్ అయ్యాక, అరెస్ట్ కాబడిన వ్యక్తులకు హాస్పిటల్ ఒక సేఫ్టీ జోన్ అయిపోయింది. మళ్లీ దాని మీద తగిన విచారణ జరిపిస్తాని అన్నారు, అది ఎంత వరకూ సబబు ? దీని మీద ఒక ఖచ్చితమైన ప్రకటన చేయాలి. ఆంధ్ర భూమి పేపర్లో వచ్చింది, ఆ పేపర్‌ను కూడా మీకు పంపిస్తాను. ఆ వ్యక్తి మీద కేసు పెట్టారా ?

( మైక్ కట్ చేయబడింది, తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: Let the Minister make a note of it.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : సర్, శివాజీ గారు చెప్పింది నోట్ చేసుకున్నాను, హోమ్ మంత్రి గారికి తగు పరిశీలన నిమిత్తం పంపించడం జరుగుతుంది.

( తిరిగి అంతరాయం )

MR.SPEAKER: The matter has already been answered.

(Interruptions)

During Zero Hour a detailed answer cannot be given.

(Interruptions)

You please forward me your news-paper item, I will send it to the Government. During Zero Hour only one issue will be allowed to raise.

(Interruptions)

If this the way, I am sorry, I cannot help you. The Government has already made a note of it.

SRI P. KESHAV: He wants to make a demand to the Government

MR.SPEAKER: His demand is that the Government should make a statement over his issue.

శ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ : సర్, నా డిమాండ్ ఏమిటంటే, జరిగిన సంఘటన అందరి కళ్లముందూ, పబ్లిక్‌గా జరిగింది. పోలీసులందరూ అంగీకరించారు, ఆయనను అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. ఇప్పుడేమో అరెస్ట్ పెండింగ్ అంటున్నారు. అసలు అరెస్ట్ చేసారా లేదా, అరెస్ట్ చేయకపోతే, జరిగిన సంఘటనలోని తీవ్రతను గమనించి ఇప్పుడు అరెస్ట్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పి.కేశవ్ : సర్, ఎవరు నోట్ చేసుకున్నారో తెలియడం లేదు.

MR.SPEAKER: A copy of the proceedings of the Zero Hour will be sent to the concerned.

శ్రీ నోముల నర్సింహయ్య : సర్, మన భారత దేశాన్ని పరాయి పాలన చెఱ నుంచి విడిపించిన స్వాతంత్ర్య సమర యోధులకు ఇవ్వవలసిన పెన్షన్లు పెండింగ్‌లో వున్నాయి, వారికి ఎటువంటి పెన్షన్లూ రావడం లేదు. వారి పెన్షన్ల విషయాన్ని గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతైనా అవుతుందనుకుంటే, ఈ ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ, కనీసం దరఖాస్తులను పంపించడానికి వీలు లేకుండా పరోక్షమైన పద్ధతులలో ఆదేశాలు వచ్చినట్లుగా తెలుస్తోంది.

ఇప్పటికీ ఈ పెన్షన్ల వివరాలను తీయలేకపోతున్నారు. స్వాతంత్ర్య సమర యోధులు ఆకలి చావులు చస్తున్నారు, అనారోగ్యంతో కుంగిపోతున్నారు. ఏ రకంగా చూసినా, వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. ముత్తాత పేరు తెలవని వారు కూడా, వారి ఆస్తిపాస్తులను పాలు మీగడలు అనుభవిస్తున్నట్లుగా మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన స్వాతంత్ర్య సమర యోధుల గురించి మరచిపోయాము, ఆ స్వాతంత్ర్యాన్ని మాత్రం అనుభవిస్తున్నాము. ముఖ్యమంత్రి గారికి నా విజ్ఞాపన ఏమిటంటే, కనీసం వారికి స్పెషల్ పెన్షన్లనైనా ఇవ్వండి. వారు ఆకలి చావులకు గురవుతున్నారు, ఇది చాలా సిగ్గుచేటైన విషయం.
ఉ.11.10

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: గౌ.న నోముల నర్సింహయ్యగారు స్వాతంత్ర్య సమర యోధుల గురించి చెప్పింది నోట్ చేసుకున్నాము. సంబంధిత డిపార్ట్‌మెంట్‌కి పంపిస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను ఇంకా చెప్పాలి.

మిస్టర్ స్పీకర్: మీరు ఒక పాయింట్ చెప్పారు. ఇది జీరో అవర్. ఈ విధంగా చేయడం భావ్యం కాదు. మీరు ఫ్లోర్ లీడర్. మీరు మీ పాయింట్ చెప్పారు. ఐయామ సారీ . మీరు ఫార్వర్డ్ చేయండి. జీరో అవర్‌లో ఇంతే.

( అంతరాయం )

జిస్ట్ చెప్పాలి. సీనియర్ మెంబర్, ఈ విధంగా ఇలా చేస్తే ఎలా? జీరో అవర్‌లో డిమాండ్, రెజల్యూషన్, మోషన్ అన్నీ మూవ్ చేస్తామంటే ఎలా?

శ్రీ నోముల నర్సింహయ్యః తమ ద్వారా ప్రభుత్వానికి ఒక్కటే డిమాండ్ చేయదలచాను. పెన్షన్స్ పంపించమనండి. రెండవ సారి పెన్షన్ లేకుండా ఉన్న వారికి స్పెషల్ పెన్షన్ అందరి తరఫున ఇవ్వాలంటున్నారు. ఏదో పెన్షన్ వారికి ఇచ్చి వారిని అన్ని రకాల ఆదుకోవాలని తమ ద్వారా ముఖ్యమంత్రిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః పరిశీలన చేయిస్తాను.

శ్రీ పి. వెంకటరెడ్డిః భారత కమ్యూనిస్ట్ పార్టీ తరఫున శాసనసభ మొదటి రోజునే నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువల లిఫ్ట్స్ ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ, వాయిదా తీర్మానం ఇచ్చాము. దానిని మీరు నిరాకరించారు. ఈ సంధర్భంగా విజ్ఞప్తి చేసేదేమంటే, గతంలో నాగార్జునసాగర్ కుడి కాలువ లిఫ్ట్స్ ప్రభుత్వం నిర్వహించింది. ఎడమ కాలువల లిఫ్ట్ నిర్వహించాలని అనేక రూపాలలో రైతులు, కార్మికులు ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం వైపు నుండి అనేక పర్యాయాలు పరిశీలిస్తామని వాగ్దానం వచ్చింది. చివరికి ఉన్న నాలుకకి మందు వేసిపెడితే, ఆ ఉన్న నాలుకే ఊడినట్లుగా ఉంది. ఎడమ కాలువకి కావాలని కోరుతూ ఉంటే, కుడి కాలువకి రైతులు లిఫ్ట్ వారే నిర్వహించుకోవాలని ఇద్దరిని ఇబ్బంది పెట్టడం భావ్యం కాదు. ప్రభుత్వం జల యజ్ఞం పేరుతో రు.61 వేల కోట్లు ఖర్చు పెట్టడానికి సంసిద్ధంగా ఉంది. కాబట్టి ఈ విషయ ప్రాధాన్యతను గుర్తించి ఇందులో భాగంగా నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువ లిఫ్ట్లను ప్రభుత్వం నిర్వహించడానికి పునరాలోచన చేయడానికి ఆలోచించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ శాఖా మంత్రి దీనిని ప్రత్యేక దృష్టితో ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః గౌ. వెంకటరెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Speaker Sir, the Hyderabad City has 7% of roads and the automobiles moving on this 7% roads are 20 lakhs and out of 7%, the footpaths which are possible for the pedestrians to walk is only 40% and the number of challans or fines for the violation of traffic rule after the helmet rule and the seat belt having come into force in the month of January is increasing day by day. 31,000 people of Hyderabad and Secunderabad were fined and the revenue collected in the months of December and January is to the tune of Rs.4.5 crores. Sir, at every nook and corner of the city, RTA people are fining. Law and Order people fine, traffic police fine and the Task Force people are also putting fines. Everywhere people are being harassed in such a way that by 10.00 p.m. shops should be closed. I have a G.O. with me issued in the regime of the Telugu Desam Party which says that hotels could be opened till midnight. Now, the Commissioner of Police is enforcing that by 10.00 p.m. everything should be closed. Everything should not only be closed but the ones which are open they are being fined, they are being put behind the bars. Checks are being conducted on the National Highways. So much of harassment is going on. Innocent people are suffering. Patients who want to go in autos, I have two receipts with me. It says, one person was challaned twice for the same violation. When this sort of harassment is going on, now, the Commissioner of Police has decided not only to fine two wheelers and four wheelers but also the pedestrians. One who is not walking on the foothpath will be fined. One who is not crossing road at zebra crossing would be fined. What is this? This should be stopped. Speaker Sir, through you I request the Government to please stop this. People are fed up. They are being harassed. 31,000 people are fined just in one month. Last year, an amount of Rs.16 crores was collected. But this year, in just three months' period, an amount of Rs.9 crores has been collected. Where is that money going? We would like to know as to how the money is being spent. I would say, if we are going to have elections now, people would really vote against the Congress because they are being harassed so much. Please stop this.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః మెంబర్ చెప్పింది నోట్ చేసుకున్నాను.

MR. SPEAKER : There are some more parties and other Members who wanted to speak in the Zero Hour. As the presentation of Budget is at 11.30 a.m., I will give you opportunity on the next working day. Now, tea break for 15 minutes.

(Then the House adjourned at 11.17 a.m.)